జ్ఞాని పురుష్ దాదా భగవాన్ నిర్వచించిన

# ఘర్షణలను నివారించండి



ఎవరితోనైనా ఢీకొనటం జరిగితే, అది మన అజ్ఞానానికి సంకేతం

Telugu

జ్ఞాని పురుష్ దాదా భగవాన్ నిర్వచించిన

# ఘర్షణలను నివారించండి

మూల గుజరాతి సంకలనం - డా.నీరు బెహన్ అమీన్

తెలుగు అనువాదం - మహాత్మగణం

**ప్రకాశకులు :** అజీత్ సి.పటేల్
దాదా భగవాన్ విజ్ఞాన్ ఫౌండేషన్
1, వరుణ్ అపార్ట్‌మెంట్, 37,శ్రీమాలి సొసైటీ
నవరంగ్‌పురా పోలీస్ స్టేషన్ ఎదురుగా,
నవరంగ్‌పురా, అహ్మదాబాద్ – 380009
గుజరాత్, భారత్
ఫోన్: + 91 7935002100, +91 9328661166/77

**కాపీ రైట్ :** © Dada Bhagwan Foundation,
5, Mamta Park Society, B\h. Navgujarat College,
Usmanpura, Ahmedabad -380014, Gujarat, India.
**Email :** info@dadabhagwan.org
**Tel :** +91 9328661166/77

**All Rights Reserved. No part of this publication may be shared, copied, translated or reproduced in any form (including electronic storage or audio recording) without written permission from the holder of the copyright. This publication is licensed for your personal use only.**

మొదటి ముద్రణ : July 2007 (1000 Copies)
రెండవ ముద్రణ : July 2015 (1000 Copies)
మూడవ ముద్రణ : December 2025 (500 Copies)
భావ మూల్యం : 'పరమ వినయం', మరియు "నాకు ఎంతమాత్రం తెలియదు. అదే భావన
ధర : 50 Rs
ముద్రిక : అంబా మల్టి ప్రింట్
హెచ్.బి.కపాడియా న్యూ హైస్కూల్ ఎదురుగా,
ఛత్రల్-ప్రతాప్పురా రోడ్, ఛత్రల్,
తాలూకా. కలోల్, జిల్లా.
గాంధీనగర్ – 382729, గుజరాత్.
ఫోన్: +91 79 3500 2142

ISBN/eISBN : 978-93-86289-92-6

**Printed in India**

# త్రిమంత్రం



నమో అరిహంతాణం

నమో సిద్ధాణం

నమో ఆయరియాణం





నమో ఉవజ్ఝాయాణం

నమో లోయే సవ్వ సాహూణం

ఏసోపంచణమోక్కారో,

సవ్వాపావప్పణాసణో

మంగళా ణం చ సవ్వేసిం,

పడమం హవయీ మంగళం

ఓం నమో భగవతే వాసుదేవాయ

ఓం నమో శివాయ

జై సచ్చిదానంద



# దాదా భగవాన్ ఎవరు?

అది జూన్ 1958 లో ఒక సాయంత్రం సమయం సుమారు 6:00, ప్రదేశం రద్దీగా ఉన్న సూరత్ పట్టణ రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫార్మ్ నం.3.లో బెంచీ మీద కూర్చునివున్న శ్రీ అంబాలాల్ మూల్జీ భాయ్ పటేల్ అనే దేహమందిరంలో, ప్రకృతిపరంగా, అక్రమ రూపంలో, ఎన్నో జన్మలుగా వ్యక్తమయ్యేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్న 'దాదా భగవాన్' పూర్ణ రూపంలో ప్రకటితమయ్యారు, ఆధ్యాత్మిక అద్భుతంలా. ఒక గంట సమయంలోనే ఆయనకు విశ్వ దర్శనం అయింది. "నేనెవరు? భగవంతుడు ఎవరు? విశ్వాన్నంతా ఎవరు నడిపిస్తున్నారు? కర్మ అంటే ఏమిటి? ముక్తి అంటే ఏమిటి?" ఇలాంటి ప్రపంచంలో ఆధ్యాత్మిక ప్రశ్నలన్నిటికీ సమాధానం వచ్చింది. ఈ విధంగా దైవం, విశ్వానికి సంబంధించిన ఒక అద్వితీయమైన పూర్ణ స్వరూప దర్శనం కావించింది, దాని ఫలస్వరూపమే శ్రీ అంబాలాల్ మూల్జీ భాయ్ పటేల్, గుజరాత్‌లోని చరోతర్ క్షేత్రంలోని భాదరణ్ గ్రామంలో పాటీదార్, ఒక కాంట్రాక్ట్ పని చేసే వ్యక్తి, అయినా కూడా సంపూర్ణ వీతరాగ పురుషుడు.

"వ్యాపారంలో ధర్మం పాటించాలి కాని, ధర్మాచరణలో వ్యాపారం చేయగూడదు" అనే సిద్ధాంతంతోనే ఆయన జీవితమంతా గడిపారు. ఆయన ఎప్పుడూ ఎవరి దగ్గరి నుంచీ డబ్బు తీసుకోలేదు సరికదా తన ఆదాయం నుంచే తీర్థయాత్రలు చేసే భక్తులకు ఆర్థిక సహాయం చేసారు.

ఆ విధంగా ఆయనకు కేవలం రెండు గంటలలోనే సిద్ధించిన అద్భుతమైన జ్ఞానాన్ని ఉపయోగించి, ఆయన ఎందరో ముముక్షువులకు ఆత్మజ్ఞానాన్ని ప్రసాదించారు. దాన్ని ఆయన అక్రమ మార్గం అని అన్నారు. అక్రమ అంటే ఒక క్రమం లేని అర్థం. క్రమం అంటే ఒక మెట్టు పైన మరో మెట్టుని క్రమంగా ఎక్కుతూ వెళ్ళటం. అక్రమ మార్గమంటే షార్ట్‌కట్‌లో లిఫ్ట్ ద్వారా పైకి చేరుకోవటం.

ఆయన "దాదా భగవాన్ ఎవరు" అన్న రహస్యాన్ని స్వయంగా చెప్తూ, "మీ ముందు కనిపిస్తున్న ఈ ఆకారం దాదా భగవాన్ కాదు. ఈయన ఎ.ఎమ్.పటేల్. మేము ఒక జ్ఞానపురుషుడను, లోపల ప్రకటితమైనది దాదా భగవాన్. దాదా భగవాన్, 14 లోకాలకు నాధుడు. ఆయన మీలో కూడా ఉన్నాడు. అందరిలోనూ ఉన్నాడు. మీలో అవ్యక్త రూపంలో ఉన్నాడు, నాలో సంపూర్ణ రూపంలో వ్యక్తమై ఉన్నాడు. ఆ దాదా భగవాన్ గారికి నేను కూడా ప్రణామం చేస్తాను"

# ఆత్మజ్ఞానానికి ప్రత్యక్ష లింక్

"నేను నా చేతులతో కొందరికి సిద్ధిని ప్రసాదించబోతున్నాను. నా తర్వాత ముందుకు నడిపేవాళ్ళు ఉండాలి కదా! నా తర్వాత కూడా మనుషులకు మార్గం చూపించేవాళ్ళుండాలి కదా!"

–దాదాశ్రీ

పరమ పూజ్య దాదాశ్రీ పల్లెపల్లెకు దేశవిదేశాలలో తిరుగుతూ ముముక్షువులకు సత్సంగం, ఆత్మజ్ఞాన ప్రాప్తిని కలిగిస్తూవచ్చారు. వీరు తమ జీవితకాలంలోనే పూజ్య డా.నీరు బెహన్ అమీన్ (నీరూ మా) కి ఆత్మజ్ఞానాన్ని కలిగించి జ్ఞానసిద్ధిని ప్రసాదించారు. దాదాశ్రీ దేహాన్ని చాలించిన తర్వాత నీరూ మా, ముముక్షువులకు సత్సంగం, ఆత్మజ్ఞాన ప్రాప్తిని నిమిత్త భావనతో చేస్తూవస్తున్నారు. పూజ్య దీపక్ భాయ్ దేశాయ్‌కి దాదాశ్రీ, సత్సంగాన్ని నిర్వహించే సిద్ధిని ప్రసాదించారు. నీరు మా సమక్షంలోనే, ఆమె ఆశీర్వాదంతోనే పూజ్య దీపక్ భాయి దేశవిదేశాలలో ఎన్నో ప్రాంతాలకు వెళ్ళి, ముముక్షువులకు ఆత్మజ్ఞాన ప్రాప్తిని కలిగించి వచ్చారు. ఆ పని ఇప్పటికీ నీరూమా దేహాంతం తర్వాత కూడా కొనసాగుతూనేవుంది. ఆత్మజ్ఞాన ప్రాప్తి తర్వాత ఎందరో ముముక్షువులు ప్రపంచంలో ఉంటూ, తమ తమ బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తూ, ముక్త పురుషులుగా ఆత్మానందాన్ని అనుభవిస్తున్నారు.

ఈ గ్రంథంలో ముద్రితమైన వాణి, మోక్షార్థుల మార్గదర్శనంలో ఎంతో ఉపయోగకరం. కానీ, మోక్షప్రాప్తి కోసం ఆత్మజ్ఞానాన్ని పొందటం అవసరం. అక్రమ మార్గంలో ఆత్మజ్ఞానాన్ని పొందేందుకు ఇప్పటికీ మార్గం తెరిచేవుంది. దీపకళిక మరో దీపాన్ని వెలిగించినట్లుగానే, ప్రత్యక్షంగా ఆత్మజ్ఞాని నుంచే ఆత్మజ్ఞాన ప్రాప్తిని కలిగించుకొని తన ఆత్మను జాగృతం చేసుకోవచ్చు.

# విన్నపం

జ్ఞాని పురుషులు పూజ్య దాదాభగవాన్ శ్రీముఖం నుంచి వెలువడ్డ ఆధ్యాత్మిక, వ్యావహారిక జ్ఞానానికి సంబంధించిన వాణిని రికార్డ్ చేసి, దానిని సంకలన సంపాదకీయాలతో పుస్తక రూపంలో ప్రచురించటం జరుగుతుంది. వివిధ విషయాల మీద వెలువడిన అద్భుతమైన సారస్వత సంకలనాన్ని ఈ పుస్తకాలలో చూస్తారు. అవి కొత్తగా చేరిన పాఠకులకు కూడా ఒక వరంలా పనిచేస్తుంది.

ఈ అనువాదాలలో, స్వయంగా దాదాజీ వాణిలాగానే వినిపించే విధంగా ఉండేందుకు విశేష ప్రయత్నాలు జరిగాయి. ఈ కారణంగా కొన్ని సందర్భాలలో తెలుగు వ్యాకరణానికి భిన్నంగా ఉందనిపించవచ్చు. కానీ, దాని వెనుకనున్న లక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకుంటే ప్రయోజనకరంగా ఉంటుంది.

ఈ పుస్తకంలో ఎన్నో చోట్ల నిఘంటువులలోని వాక్యాలు కాక, దాదాశ్రీ ఉపయోగించిన వ్యాక్యాలను ఎక్కువ స్పష్టత రావటం కోసం తీసుకుని రాయటం జరిగింది. అందువలన కొన్ని చోట్ల ఇంగ్లీషు పదాలనే దీనికి మూలమైన హిందీ పుస్తకంలో హిందీ పదాలలా రాయటం జరిగింది. అదే దాదాశ్రీ శ్రీముఖం నుంచి వెలువడిన గుజరాతీ మాటలనైతే యథాతథంగా ఇటాలిక్స్‌లో రాయటం జరిగింది. ఎందుకంటే, వాటికి సమానమైన, వాటి పూర్తి అర్థాన్నిచ్చే హిందీ పదాలు లేవు కనుక. కాకపోతే వాటికి దగ్గర్లో ఉన్న హిందీ పదాలను ఆ పుస్తకాలలో చివర్లో ఇచ్చారు.

ఒక జ్ఞాని వాక్యాలను హిందీలో అనువాదం చేయటానికి వారి వంతు ప్రయత్నం చేసామని చెప్తున్నారు. అదే ప్రయత్నం తెలుగులో కూడా జరిగింది. కాకపోతే దాదాశ్రీ అందించిన ఆత్మజ్ఞానాన్ని యథాతథంగా పొందాలంటే, దాన్ని గుజరాతీలో చదివితేనే ఆ పని పూర్తిగా జరుగుతుంది. జ్ఞానపు లోతులలోకి వెళ్ళాలంటే, ఆ వాక్యాలలోని మర్మాన్ని పూర్తిగా అవగతం చేసుకోవాలంటే గుజరాతీ భాషను నేర్చుకోమని మేమివ్వగల సలహా.

అనువాదంలోని లోపాలకు మమ్మల్ని క్షమించవలసిందిగా ప్రార్థన.

# సంపాదకీయం

'ఘర్షణలను నివారించండి'. ఈ ఒక్క సూత్రాన్ని జీవితంలో సొంతం చేసుకుంటే, ఆ వ్యక్తి ప్రపంచమే అందంగా తయారౌతుంది. దానితోపాటు మోక్షం కూడా తనంతటతానుగా మీ దగ్గరికి నడిచివస్తుంది. ఈ మాట నిర్వివాదమైనది.

అక్రమ విజ్ఞాని సంపూజ్య దాదాశ్రీ అందించిన ఈ సూత్రాన్ని సొంతం చేసుకున్న ఎందరో గట్టెక్కారు. వాళ్ళ జీవితం సుఖశాంతులతో నిండిపోయి, మోక్షమార్గంలో బాటసారులయ్యారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు కేవలం ఈ విధంగా ధృఢ నిశ్చయం చేసుకోవాలి, 'నేను ఎవరితోనూ ఢీకొనగూడదు. ఎదుటివారు ఎంతగా ఘర్షణకి దిగినా సరే, నేను ఢీకొనగూడదు, ఏం చేసైనా 'కానీ' అంతే ఈ మాత్రం నిశ్చయం ఎవరైనా చేసుకుంటే, ఆ వ్యక్తికి సహజంగానే లోపలి నుంచి ఢీకొట్టటాన్ని నివారించే ఉపాయం వచ్చేయటం మొదలౌతుంది.

రాత్రిపూట గదిలోంచి బయటకు వెళ్ళాలనుకున్నప్పుడు ఎదురుగా గోడ అడ్డువస్తే ఏం చేస్తారు? గోడని కాలితో ఒక్కటి తన్ని, 'నువ్వు ఎక్కడి నుంచి వచ్చావు మధ్యలోకి? పో ఇక్కడి నుంచి. ఇది నా ఇల్లు' అంటారా? అక్కడ ఏవిధంగా తెలివి ఉపయోగించి చేతితో గుమ్మం ఎక్కడుందో తడిమి చూసి, దొరికించుకుని బయటకు వెళ్తారు? ఎందుకు? ఎందుకంటే, అక్కడ తెలుసు, మొండితనంతో దాన్ని ఢీకొడితే తల పగులుతుందని.

సన్నని దారి నుంచి రాజుగారు వెళ్తున్నపుడు ఎదురుగా ఒక ఎద్దు పరిగెత్తుకుంటూ వస్తుంటే, 'దూరంగా పో. ఇది నా రాజ్యం, నా సందు, నాకు దారివ్వు' అంటాడా? అలా అంటే దానికి ఆ ఎద్దు ఏమంటుంది? నీవు రాజైతే నేను మహారాజుని రా మరి అంటుంది. అంటే, అలాంటి సందర్భంలో ఎంత గొప్పవాడైనా, రాజైనా, రారాజైనా నెమ్మదిగా తప్పించుకుని అక్కడి నుంచి బయటపడల్సిందే, అక్కడ ఉన్న గట్టు మీదకు ఎక్కవలసిందే. ఎందుకని? ఢీకొనటాన్ని తప్పించుకోవటానికి.

ఈ చిన్న విషయాన్ని ఈ మాత్రం అర్థం చేసుకుని నిర్ణయించుకోవాలి, మనతో ఎవరు తలపడటానికి వచ్చినా సరే, వాళ్ళు ఒక గోడ లేక ఎద్దు లాంటివాళ్ళని. అందువలన మనం ఢీకొట్టకుండా ఉండాలంటే, తెలివి ఉపయోగించి అక్కడి నుండి తప్పుకోండి. ఎక్కడైనా ఢీకొనే సందర్భం ఎదురైతే, దాన్ని జరగనీయకండి. అలా చేస్తే జీవితం క్లేశరహితంగా ఉంటుంది, మోక్షం ప్రాప్తిస్తుంది.

జై సచ్చిదానంద

**-డా.నీరు బెహన్ అమీన్**

## దాదా భగవాన్ నిర్వచించిన

# "ఘర్షణలను నివారించండి"

### ఘర్షణలో పడకండి

'ఎవరితోను ఘర్షణపడకండి, ఘర్షణను నివారించండి' నా ఈ వాక్యాన్ని ఆరాధిస్తే త్వరగా మోక్షానికి వెళ్తావు. నీ భక్తి, నా వాక్‌శక్తి రెండూ పనిచేస్తాయి. అందుకు నీ సంసిద్ధత ఉండాలంతే! ఎవరైనా కానీ ఈ నా ఒక్క మాటని పాటిస్తే, ఆ వ్యక్తి మోక్షానికి వెళ్తాడు. అరె, ఈ వాక్యాన్ని యథాతథంగా, పూర్తిగా జీర్ణించుకుంటేనే చాలు మోక్షం మీ చేతికి వస్తుంది. కాకపోతే దాన్ని యథాతథంగా జీర్ణించుకోవాలి.

నా ఈ మాటని ఒక్క రోజు పాటించి చూడండి, అద్భుతమైన శక్తి ఉత్పన్నమౌతుంది. లోపల ఎన్ని శక్తులున్నాయంటే, ఎవరు ఏవిధంగా తలపడటానికి వచ్చినా సరే, మనం దాన్ని నివారించగలుగుతాం. ఎవరైనా కావాలనే గోతిలో పడటానికి తయారౌతుంటే, అతనితో తలపడటానికి మీరు సిద్ధమవాలా? ఆ మనిషైతే ఎప్పటికీ మోక్షానికి పోలేడు. పైగా మిమ్మల్ని కూడా అతనితోపాటే ఉంచేస్తాడు. ఇక పని ఎలా పూర్తవుతుంది? మీరు మోక్షానికి పోదలచుకుంటే, అలాంటివాళ్ళ దగ్గర ఎక్కువ తెలివితేటలు చూపించవద్దు. అన్నివైపుల నుంచి,

నాలుగు దిశల నుంచీ జాగ్రత్తపడండి. లేదంటే మీరు ఈ జంఝాటం నుంచి వదిలించుకుని బయటపడాలన్నా ఈ లోకం మిమ్మల్ని వదలనివ్వదు. అందువలన ఘర్షణకి బదులుగా 'స్మూత్‌లీ' (సౌమ్యంగా) బయటపడిపోవాలి. అరె, నేను ఎంతవరకు చెప్తానంటే, నీ పంచె కంచెలో ఇరుక్కుపోయి, మరోపక్క నిన్ను మోక్షానికి తీసుకునిపోయే బండి కదలటానికి తయారుగా ఉంటే, పంచెని తప్పించటానికి ఆగిపోకు! పంచె వదిలిపెట్టి పరిగెత్తు. అరె, ఏ స్థితిలోనైనా ఒక్క క్షణం కూడా నిలిచిపోవటానికి లేదు. అలాంటప్పుడు ఇతరులను పట్టించుకోవటం ఎందుకు? నువ్వు ఎక్కడైనా అంటుకుపోయి ఉండిపోతే, అక్కడ నీవు నీ 'స్వరూపాన్ని' మర్చిపోయినట్లే.

పొరపాటున ఎవరితోనైనా ఘర్షణలోకి దిగినట్లయితే, దాన్ని పరిష్కరించుకో. సహజరీతిలో, ఆ ఘర్షణ నుంచి నిప్పు రవ్వలు కురవక ముందే బయటపడిపో.

## ట్రాఫిక్ లా తో ఘర్షణలు తప్పిపోతాయి

రోడ్డు మీద మనం ఎలా జాగ్రత్తగా నడుస్తూపోతామో కదా, ఎదుటి మనిషి ఎంతో చెడ్డవాడై మనని గుద్దుకుని నష్టం కలిగిస్తే అది వేరు. కాని మన ఉద్దేశ్యం నష్టం కలిగించటం అవగూడదు. మనం అతనికి నష్టం కలిగించటానికి పోతే, దాని వలన మనకే నష్టం కలుగుతుంది. ఏ ఘర్షణలోనైనా నష్టం ఇద్దరికీ కలుగుతుంది. ఎదుటివారికి మీరు బాధ కలిగిస్తే, దానితోపాటు అదే క్షణంలో మీకు కూడా బాధ కలుగకమానదు. ఇది ఘర్షణ. అందుకే నేను ట్రాఫిక్‌ని ఉదాహరణగా తీసుకున్నాను. ప్రయాణిస్తున్నపుడు దారిలో పాటించవలసిన ట్రాఫిక్ ధర్మమేమిటి? ఘర్షణ జరిగితే చనిపోతావు. అలాగే వ్యావహారికంగా కూడా ఘర్షణ వద్దు. ఘర్షణలో ఎప్పుడూ ప్రమాదమే ఉంటుంది. ఘర్షణైతే ఎప్పుడైనా సంభవిస్తుంది. నెలలో రెండు వందల సార్లేమైనా గుద్దుకోవటం జరుగుతుందా? నెలలో ఎన్నిసార్లు అలా జరిగివుండవచ్చు?

**ప్రశ్నకర్త :** ఎప్పుడో ఒకప్పుడు! రెండు మూడు సార్లు!

**దాదాశ్రీ:** నేను అనేదేమిటంటే, మనం ఎందుకు క్రోధం తెచ్చుకోవాలి? ఏ సందర్భంలోనైనా క్రోధం శోభనివ్వదు. అందరూ ట్రాఫిక్ లాస్ ప్రకారం నడుచుకుంటున్నట్లయితే, అక్కడ ఎవరూ తన ఇష్టప్రకారం నడవరు కదా! కానీ ఇక్కడ తన ఇష్ట ప్రకారమే నడుచుకుంటూవుంటారు. ఎలాంటి చట్టమూ లేదు. ఎప్పుడూ అవరోధం కలుగకుండా ఉన్న అందులో (ట్రాఫిక్ లో) ఎంత మంచి సెట్టింగ్ ఉంటుంది! ఆ నియమాలను మీరు అర్థం చేసుకుని నడిస్తే, ఇక్కడా ఎటువంటి అవరోధాలూ ఉండవు. అంటే, ఆ నియమాలను అర్థం చేసుకోవటంలోనే తప్పు జరిగిపోయింది. నియమాలను తెలియజేసేవాడు అన్నీ తెలిసినవాడై ఉండాలి.

ఈ ట్రాఫిక్ నియమాలను పాటించే నిర్ణయం తీసుకుంటే, అది ఎంత అందంగా ఉంటుంది! అందులో, వాళ్ళేమైనా అననీ నేను ఇలాగే చేస్తాను అనే అహంకారం రాదు. ఎందుకంటే, ఆ ట్రాఫిక్ నియమాలను తన బుద్ధితో ఎంతగానో అర్థం చేసుకునివుంటాడు. ఎందుకంటే అది స్థూలమైనది. చెయ్యి విరిగిపోతుంది, ప్రాణం పోతుంది కనుక. కాని, ఆ విధంగా ఇందులో ఘర్షణ వలన చనిపోతాను అని తెలియదు. ఇందులోకి బుద్ధి చేరదు. ఇది సూక్ష్మమైనది కనుక. ఇందులో జరిగేది సూక్ష్మమైన నష్టం.

## ప్రప్రథమంగా ప్రకాశితమైన ఈ సూత్రం

1951 లో ఒకతనికి ఒక సూత్రాన్నిచ్చాను. అతను నన్ను ఈ సంసారసాగరాన్ని దాటే మార్గాన్ని అడిగాడు. అతనికి నేను, 'ఘర్షణను నివారించు' అని చెప్పి, అతనికి ఇలా వివరించాను.

ఇదెలా జరిగిందంటే, అప్పుడు నేను శాస్త్రాన్ని చదువుతున్నాను. అతను వచ్చి నన్ను, 'దాదాజీ నాకు ఏమైనా జ్ఞానాన్ని ప్రసాదించండి' అన్నాడు. అతను నా దగ్గర పనిచేస్తున్నాడు. అప్పుడు నేను, 'నీకేం జ్ఞానం ఇవ్వను? నువ్వేమో లడాయి జగడాలతో లోకమంతా తిరిగివస్తావు, కొట్లాటలకు పోయి వస్తావు.' రైలులో కూడా గొడవలు, కొట్టాటలకు దిగుతాడు. డబ్బుని మంచినీళ్ళలా

ఖర్చుపెడతాడు. కానీ రైల్వేకి కట్టవలసిన డబ్బుని నియమానుసారం కట్టడు సరికదా జగడమాడుతాడు. ఇదంతా నాకు తెలుసు. అందుకే నేను, 'నీకు చెప్పి ఏం లాభం? నువ్వు అందరితో దెబ్బలాడుతుంటావు" అన్నాను. అతనప్పుడు, 'దాదాజీ, మీరు అందరికీ జ్ఞానాన్ని నేర్పింస్తుంటారు కదా, నాకు కూడా కొంచెం నేర్పండి' అన్నాడు. దానికి నేను, 'నువ్వు నేర్చుకుని ఏం చేస్తావు? నువ్వు రోజూ బండిలో గొడవలు, కొట్లాటలు పెట్టుకునివస్తావు' అన్నాను. ప్రభుత్వానికి 10 రూపాయలు కట్టేంత సామాన్లు ఉంటాయి కాని, డబ్బు కట్టకుండానే తెస్తాడు, ఒట్టిగా ఇతరులకు ఇప్పించే టీల మీద ఇరవై రూపాయలు ఖర్చుపెడతాడు, వాళ్ళు చాల ఆనందపడి పోతుంటారు. దానివలన ఆ పది రూపాయలేమీ మిగలవు మరో పది రూపాయలు సరికదా పదిరూపాయలు అదనంగా ఖర్చవుతుంటాయి. అలాంటి నోబల్ (!) మనిషి.!

అతను తిరిగి నన్ను, 'నాకు మీరేమైనా జ్ఞానాన్నివ్వండి' అన్నాడు. నేను అతనితో, 'నువ్వు రోజూ గొడవలు దెబ్బలాటలు పెట్టుకుని వస్తావు, అవన్నీ నేను వినాల్సివస్తుంటుంది' అంటే అతను, 'అయినా దాదా, నాకు ఏమైనా జ్ఞానం ఇవ్వండి' అన్నాడు. అప్పుడు నేను, 'ఒక వాక్యం ఇస్తాను, నువ్వు పాటిస్తానంటే!' అని అంటే, అతను, 'తప్పక పాటిస్తాను' అన్నాడు. 'ఎవరితోనూ ఘర్షణ పడవద్దు!' అన్నాను. 'దాదాజీ, ఘర్షణ అంటే ఏమిటి?' అని అడిగాడతను. 'మనం తిన్నగా పోతున్నపుడు మనకి మధ్యలో స్థంభం అడ్డువస్తే మనం తప్పుకుని పోతామా లేకపోతే ఆ స్థంభానికి గుద్దుకుంటామా?' అని నేను అడిగినదానికి, 'లేదు దానికి తగిలితే తల పగిలిపోతది' అన్నాడు. ఇక్కడ ఎదురుగా గేదె వస్తున్నదనుకో, నువ్వు వెనక్కి తిరిగి వెళ్ళిపోతావా లేకపోతే దానితో తలపడతావా?' అని అడిగితే, 'దానితో తలపడితే అది నన్నే కొట్టేస్తుంది కనుక వెనక్కి తిరిగి వెళ్ళిపోతాను' అన్నాడు. అతన్ని మళ్ళీ, 'ఎదురుగా పాము వస్తుంటే, పెద్ద రాయి దారిలో ఉంటే?' అని అడిగాను. దానికి అతను, 'అప్పుడు కూడా వెనక్కి తిరిగే పోవలసి వుంటుంది' అన్నాడు. నేను అడిగాను, 'ఎవరు తిరిగి వెళ్ళిపోవాలి?' అని. దానికి అతను, 'నేను వెనక్కి తిరిగి వెళ్ళిపోవాలి' అన్నాడు. 'ఎందుకు?' అని అడిగితే, 'నా

క్షేమం కోసం. మనం దానితో ఘర్షణ పడితే మనకే నష్టం' అన్నాడు. 'ఈ లోకంలో కొందరు రాళ్ళలాంటివాళ్ళు. కొందరు గేదెల్లాంటివాళ్ళు, కొందరు ఆవుల్లాంటివారు. కొందరు మనుషులు, కొందరు పాములు, కొందరు స్థంభాలలాంటివారు. అలా రకరకాలుగా ఉంటారు. అందువలన ఎటువంటి మార్గం ఎన్నుకోవాలంటే, వాళ్ళతో ఘర్షణ పడాల్సిన అవసరమే పడనిది' అన్నాను.

ఈ జ్ఞానాన్ని 1951లో నేను ఇవ్వటం జరిగింది. అతను ఈ రోజు వరకు దాన్ని పాటించటంలో ఏ లోపమూ రానివ్వలేదు. దాని తర్వాత అతను ఎవరితోనూ ఘర్షణలోకి దిగలేదు. అతనికి బాబాయి వరసైన ఒక సేఠుకి అర్థమైంది ఇతను ఏ విషయంలోను ఘర్షణ పడడని. అందువలన అతను ఊరకే అతన్ని ఉసిగొలపుతుండేవాడు. అతను ఎన్నిసార్లు ఉసిగొలిపే ప్రయత్నం చేసినప్పటికీ ఇతను దానినుంచి తప్పించుకుంటూవుండేవాడు. 1951 తర్వాత ఎవరితోనూ ఘర్షణలోకి దిగలేదు.

## వ్యవహారంలో ఘర్షణని ఇలా తప్పించుకో

మీరు బండి దిగి కూలీలను ఇలా పిలిచారు, 'ఏయ్ ఇక్కడికి రా ఇక్కడికి రా!' అంటూ. ఇద్దరు ముగ్గురు కూలీలు పరిగెత్తుకుంటూ వస్తారు. 'పద ఎత్తుకో!' అని, అతను సామాను పైకి ఎత్తుకుని, బయటకు తీసుకుని వచ్చిన తర్వాత పెద్దగా అరుస్తూ, 'స్టేషన్ మాస్టర్‌కి చెప్తాను. ఇంత డబ్బు అడుగుతావా? మీరంతా ఇలాగే చేస్తుంటారు....' అని అంటే, అరె, అక్కడ ఘర్షణ పడకండి. అతను ఇరవై ఐదు రూపాయలు ఇవ్వమంటే వెంటనే, 'నిజానికి బాబూ పది రూపాయలే అవుతుంది కానీ, నువ్వు ఇరవై తీసుకోలే' అనండి. తెలుసు మనం ఇరుక్కుపోయాం అని. కనుక ఎక్కువో తక్కువో ఇచ్చేసి ముగించేయాలి. అక్కడ ఘర్షణ పడగూడదు. ఎందుకంటే అతను బాగా కోపం తెచ్చుకుంటాడు. అతను ఇంటి నుంచే అలా కోపాన్ని తీసుకునేవస్తాడేమో. ఇక స్టేషన్‌లో గొడవపెట్టుకుంటే, అతను గేదెలాంటివాడు. చాకు తీసి పొడవచ్చు. 34 మార్కులతో మనుషులు తయారయ్యారు. 33 మార్కులతో గేదె తయారౌతుంది.

ఏ మనిషైనా దెబ్బలాటకి వచ్చి, బాంబులాంటి మాటలు విసురుతుంటే, ఈ ఘర్షణను నివారించాలని మీరు తెలుసుకోవాలి. మీ మనసు మీద ఎటువంటి ప్రభావమూ పడకూడదు. అయినా తెలియకుండా ఏమైనా ప్రభావం పడితే, ఎదుటివారి మనసు ప్రభావం నా మీద పడింది అని తెలుసుకోవాలి. ఇక అక్కడి నుంచి తప్పించుకోవాలి. ఇవన్నీ ఘర్షణలు. వీటిని ఎలా అర్థం చేసుకుంటూపోతుంటే, అలాగే ఘర్షణలు తొలగిపోతూవుంటాయి. ఘర్షణలను తొలగించుకుంటే మోక్షం లభిస్తుంది.

ఈ జగత్తంతా ఘర్షణే, స్పందనా స్వరూపం. అందువలన ఘర్షణలను నివారించు. ఘర్షణలతోనే ఈ జగత్ నిర్మాణం జరిగింది. ఈ విషయంలో భగవాన్, 'వైరంతోనే తయారైంది' అన్నారు. ప్రతి ఒక్క మనిషి, అరె, జీవులన్నీ వైరం కలిగివుంటాయి. హద్దులు దాటిందంటే వైరం లేకుండా ఉండదు. అది ఇక పామే కానీ, తేలే కాని, ఎద్దు కానీ, గేదె కాని, ఏదైనా కాని వైరం పెట్టుకుంటుంది. ఎందుకంటే అన్నిటిలోను ఆత్మ అనేది ఉన్నది కనుక. అన్నిటిలోని ఆత్మశక్తి సమానమే. ఈ పుద్గల్ (శరీరం) లోని బలహీనత కారణంగానే సహించవలసివుంటుంది. కానీ సహిస్తూ అది వైరం పెంచుకోకుండా ఉండదు. తిరిగి తర్వాత జన్మలో ఆ వైరాన్ని వసూలుచేసుకుంటుంది.

ఎవరైనా వ్యక్తి ఎక్కువగా మాట్లాడినాసరే, అతని మాటల కారణంగా మనం అతనితో ఘర్షణ పెట్టుకోగూడదు. ఇదే ధర్మం. ఔను. ఏవిధంగా మాట్లాడినా సరే. మాట్లాడే మాటల్లో 'ఘర్షణ పెట్టుకోవలసిందే' అనే షరతు ఏమైనా ఉంటుందా? ఈ మనుషులు ఎలాంటివారంటే, ఉదయం వరకు ఘర్షణ పెట్టుకుంటూనేవుంటారు. మన వలన ఎదుటివారికి ఇబ్బంది కలుగుతుంది అనేది చాల పెద్ద అపరాధం. ఎవరైనా అలా అన్నా, దాన్ని నివారించగలిగితే వాళ్ళు మనిషి అనబడతారు.

## సహించి ఉండాలా? కాదు సొల్యూషన్ తెచ్చుకోవాలి

**ప్రశ్నకర్త:** దాదా మీరు, ఘర్షణను నివారించమని ఏదైతే అంటారో, దాని అర్థం దాన్ని సహించి ఊరుకోమని కదా?

**దాదాశ్రీ:** ఘర్షణను నివారించటమంటే దాన్ని సహించి ఊరుకోమని కాదు. సహిస్తూపోతే ఎంతవరకు అలా చేస్తావు? సహించటం, స్ప్రింగ్‌ని నొక్కిపట్టి ఉంచటం రెండూ ఒకలాంటివే. తర్వాత ఒకరోజు స్ప్రింగ్ ఎగిరిపడుతుంది, అంతటినీ చిందరవందర చేస్తుంది. కాకపోతే, ఈ ప్రకృతి ధర్మమే అలాంటిది.

లోకంలో ఎవరివలనైనా మనం సహించి ఊరుకోవలసివుంటుంది అనే చట్టమేమీ లేదు. ఎవరివలనైనా మనం సహించి ఉండవలసివస్తే అది మన ఖాతాలోని లెక్క అవుతుంది. కానీ మీకు తెలియదు అది ఏ బైఖాతాలోనిదో, ఎక్కడి సరుకో కనుక, మనం, 'ఇతను కొత్త సరుకుని ఇవ్వటం మొదలుపెట్టాడు' అని అనుకుంటాం. కొత్త సరుకుని ఎవరూ ఇవ్వరు. ఇచ్చిందే తిరిగి వెనక్కి వస్తుంది. నేను అందించే జ్ఞానంలో, సహించి ఊరుకోవటమనేదే లేదు. జ్ఞానంతో తెలుసుకోవలసింది, ఎదుటి మనిషి 'శుద్ధాత్మ' అని. ఇక్కడ నాకు లభించింది నా కర్మ నుంచి ఉదయించిందే అని, ఎదుటివారు నిమిత్తమాత్రులు అని. ఇక మీ ఆ 'జ్ఞానం' ఇట్‌సెల్ఫ్ మీ పజిల్‌ని సాల్వ్ చేస్తుంది.

**ప్రశ్నకర్త:** అంటే దాని అర్థం మనసులో, ఏదైతే మనకు లభించిందో అది వాపసు వచ్చిందే, అని అనుకోవాలి.

**దాదాశ్రీ:** అది శుద్ధాత్మ, అది అతని ప్రకృతి. ఈ ఫలం నాకు ప్రకృతే ఇస్తోంది. మీరు శుద్ధాత్మ, అతను కూడా శుద్ధాత్మే. ఇప్పుడు ఇద్దరూ ఎదురెదురై లెక్కలను తేల్చుకుంటున్నారు. ఇందులో, ఈ ప్రకృతిలోని కర్మ ఉదయించిన కారణంగానే అతను అది ఇస్తాడు. అందుకే నేను ఇది, మీ కర్మ నుంచి ఉదయించింది, ఎదుటివారు నిమిత్తమాత్రులు అని అంటాను. అతను తిరిగి ఇచ్చినందువలనే మీ లెక్క తేలింది. ఈ 'సొల్యూషన్' ఉన్న చోట, సహించటం అనేదేమీ ఉండదు కదా.

ఇలాంటి వివరణ లేకుండా, ఒట్టిగా సహించి ఊరుకుంటే ఏం లాభం? ఏదో ఒక రోజు ఆ స్ప్రింగ్ పైకి ఎగిరిపడుతుంది. స్ప్రింగ్ ఎగిరిపడటం చూసారా మీరు? నా స్ప్రింగ్ బాగా ఎగిరిపడుతుంది. చాలా రోజుల వరకు నేను ఓపిగ్గా సహించి ఊరుకుంటూవుండేవాడిని. కాని అది ఎగిరిపడుతూనే అంతా అస్తవ్యస్తమయ్యేది. అదంతా అజ్ఞాన దశలో జరిగింది. అది నాకు ఇంకా నాకు గుర్తుంది. నా జాగృతిలో ఉంది. అందుకే నేను అంటున్నా, సహించటమనేదే నేర్చుకోనే వద్దు. సహించటమనేది అజ్ఞాన దశలో చేసేది. ఇక్కడ మనం స్పష్టంగా తెలుసుకోవలసింది, దాని పరిణామం ఏమిటి అన్నది, దాని కారణం ఏమిటి అన్నది. బైఖాతాలో సరిగ్గా చూసుకోండి. ఏది కూడా ఖాతాకి బయటి నుంచి వచ్చింది ఉండదు.

## ఘర్షణ మన తప్పిదమే

ఈ ప్రపంచంలో జరిగే ఘర్షణలన్నీ మీ తప్పిదాలే కాని, ఎదుటివారి తప్పిదాలు కావు. ఎదుటివారు ఘర్షణ పడతారు. 'మీరు ఎందుకు ఘర్షణ పడ్డారు?' అంటే, 'ఎదుటివారు ఘర్షణ పడ్డారు అందుకే' అని చెప్తారు. అంటే మీరు గుడ్డివాళ్ళే, అతను గుడ్డివారే అన్నమాట.

**ప్రశ్నకర్త :** ఘర్షణలో ఘర్షణ పడటం వలన ఫలితం ఏమిటి?

**దాదాశ్రీ :** బుర్ర పగులుతుంది. కనుక సంఘర్షణ జరిగినపుడు మనం ఏమని అనుకోవాలి?

**ప్రశ్నకర్త :** నా తప్పే అని.

**దాదాశ్రీ :** ఔను. దాన్ని వెంటనే యాక్సెప్ట్ చేయాలి. ఘర్షణ వచ్చినపుడు మీరు తెలుసుకోవలసింది ఏమిటంటే, 'ఈ ఘర్షణ జరగటానికి నేను ఏం చేసానో' అని. తన తప్పే తాను తెలుసుకుంటే, అంతా పరిష్కారమౌతుంది. ఇక పజిల్ సాల్వ్ అయిపోతుంది. లేకపోతే మనం, 'ఎదుటివారి తప్పే' అనుకుంటూవున్నంత కాలం పజిల్ సాల్వ్ అవనేఅవదు. 'ఇది నా తప్పే' అని నమ్మినపుడు ఈ

ప్రపంచానికి అంతం అనేది వస్తుంది. వేరే ఉపాయమేమీ లేదు. మిగతా ఉపాయాలన్నీ ఇంకా చిక్కుల్లో పడేసేవే. ఉపాయం వెతకటమనేది మనలో దాగి ఉన్న అహంకార కారణంగానే. ఉపాయాన్నెందుకు వెతుక్కుంటారు? ఎదుటివారు మీలోని లోపాన్ని ఎత్తిచూపితే అతనితో, 'నేను మొదటి నుంచి అంతే వంకరవాడిని' అనాలి.

ప్రపంచంలో ఘర్షణలు కలిగించేది బుద్ధి. అరె, ఒక ఆడదాని మాట వినే పతనమైపోతాడు, ఘర్షణ జరుగుతుంది అంటే ఇదంతా ఈ బుద్ధి చెల్లెమ్మ పనే! దాని మాట వింటే ఎక్కడి నుండి ఎక్కడికి విసిరేయబడతారు! అరె, రాత్రి రెండు గంటలకు లేచిన బుద్ధి చెల్లి అంతా వ్యతిరేకంగా చూపిస్తుంది. భార్యయితే కొద్దిసేపే కలిసివుంటుంది కానీ బుద్ధి చెల్లి మాత్రం నిరంతరం తోడుగానే ఉంటుంది. ఈ బుద్ధి ఎలాంటిదంటే డిథ్రోన్ (స్థానభ్రష్ఠత) కలిగిస్తుంది.

మీరు మోక్షానికి పోదలచుకుంటే, బుద్ధి చెప్పే మాటలను ఏమాత్రం వినవద్దు. బుద్ధి ఎలాంటిదంటే జ్ఞానిపురుష్‌ని కూడా వ్యతిరేకంగా చూపిస్తుంది. అరె, ఎవరి ద్వారా అయితే మోక్ష ప్రాప్తి కలుగుతుందో, అతన్ని కూడా వ్యతిరేకంగా చూస్తుందా? దానివలన మీ మోక్షం అనంత జన్మల దూరం వెళ్ళిపోతుంది.

ఘర్షణ పడటమే మన అజ్ఞానం. ఎవరితోనైనా ఘర్షణ జరిగినట్లయితే అది మన అజ్ఞానానికి సంకేతమే. భగవాన్ సత్యాసత్యాలను చూడరు. భగవాన్, 'అతను ఏమైనా అనివుండవచ్చు కానీ ఘర్షణ పడలేదు కదా?' అనే చూస్తారు. అప్పుడు మనం, 'లేదు' అని చెప్తే, మనం చెయ్యవలసింది అంతే. అంటే భగవాన్ దగ్గర సత్యాసత్యాలనేవేమీ లేవు. అవి ఈ మనుషుల దగ్గరే ఉన్నాయి. ఆయన ఈ మనుషులందరికీ పైస్థాయిలో ఉన్నవారు. భగవాన్ దగ్గర ద్వంద్వమనేదే ఉండదు.

## ఘర్షణకు దిగేవారంతా గోడలే

గోడకి కొట్టుకుంటే అది గోడ తప్పా మనదా? గోడకి మీరు న్యాయం చెప్తూ, 'వెళ్ళిపో వెళ్ళిపో' అని, మీరు, 'నేను ఇక్కడి నుంచే పోతాను' అంటే, ఎవరి తల పగులుతుంది?

**ప్రశ్నకర్త :** నాదే

**దాదాశ్రీ :** అంటే, జాగ్రత్తగా ఉండవలసింది ఎవరు? దానిలో గోడకేమౌతుంది? అందులో తప్పెవరిది? దెబ్బ ఎవరికి తగిలిందో వాళ్ళదే కదా! అంటే, గోడలాంటిదే ఈ జగత్తంతా.

గోడకి కొట్టుకుంటే, గోడతో గొడవ జరుగుతుందా ఏమిటి? ఎప్పుడైనా మీరు గోడ లేక షట్టర్‌కి కొట్టుకుంటే ఆ సమయంలో షట్టర్ లేక గోడతో ఏమైనా దెబ్బలాట జరుగుతుందా?

**ప్రశ్నకర్త :** షట్టరు నిర్జీవి కదా!

**దాదాశ్రీ :** అంటే, జీవాలతోనే, నాతో ఘర్షణ పడింది అని మీరు అనుకుంటారు. ప్రపంచంలో తగిలేవన్నీ నిర్జీవాలే. తగిలేవన్నీ జీవంతో ఉన్నవి కావు. జీవంతో ఉంటే అవి ఎదురుతగలవు. నిర్జీవ వస్తువులే తగులుతాయి. అందువలన వాళ్ళని మీరు గోడలాంటివారే అనుకోవాలి. అంటే కలుగజేసుకో కూడదు! కాసేపైన తర్వాత, 'పద టీ తాగుదాం' అనాలి.

ఒక పిల్లవాడు రాయి విసరటం వలన రక్తం కారితే, ఆ పిల్లవాడినేం చేస్తారు? కోప్పడుతారా? మీరు నడుస్తూ వెళ్తుంటే కొండ మీది నుంచి రాయి జారి పడి, అది మీకు తగిలి, రక్తం కారితే అప్పుడు ఏం చేస్తారు? అక్కడ కోపం చూపిస్తారా? లేదు కదా. దానికి కారణం ఏమటి? అది పర్వతం మీది నుంచి పడింది. ఆ రాయి పర్వతం మీది నుంచి పడిందంటే అది ఎవరు చేసినట్లు? అక్కడ ఆ పిల్లవాడు రాయి విసిరిన తర్వాత పశ్చాత్తాప పడుతూవుండవచ్చు, 'నేనలా ఎందుకు చేసాను' అని.

అందువలన ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకో. నా దగ్గరకు వస్తే నేను ఎలా చేస్తానంటే మీకు చింత అనేదే ఉండదిక. ప్రపంచంలో మంచిగా జీవించు, భార్యను తీసుకుని ప్రశాంతంగా తిరిగిరా. కొడుకు, కూతుళ్ళ పెళ్ళిళ్ళు చెయ్యి ప్రశాంతంగా. ఇక భార్య సంతోషపడి, 'చెప్పాల్సిందే. నా భర్త ఎంత అర్థం చేసుకునే గుణం వచ్చింది!' అంటుంది.

భార్యకి ఒకవేళ పక్కింటావిడతో జగడం జరిగి, ఆమె తల వేడెక్కివుంటే, అప్పుడే మీరు బయటి నుంచి వచ్చివుంటే, ఆవిడ అప్పుడు మీతో ఉగ్రురాలై మాట్లాడుతుంటే, అప్పుడు మీరేం చేస్తారు? మీరు కూడా కోపం చూపిస్తారా? అటువంటి సంఘటనే జరిగితే, ఎవరిపట్ల కోపంగా ఉందో ఏం తెలుసు? మీరు మగవారు జగడాలు రానివ్వద్దు. ఆమె జగడానికి వస్తే ఆమెకి నచ్చచెప్పండి. జగడం అంటే ఘర్షణ.

## అర్థం చేసుకోవలసిన సైన్స్

**ప్రశ్నకర్త :** నేను క్లేశాలు పెట్టుకోదలచుకోలేదు కానీ, ఎదుటి మనిషి వచ్చి జగడం పెట్టుకుంటే, అప్పుడేం చెయ్యాలి?

**దాదాశ్రీ :** గోడతో గొడవ పెట్టుకోదలచుకుంటే ఎంతసేపు పెట్టుకోగలుగుతావు? ఎప్పుడైనా గోడకి కొట్టుకుంటే, దానితో నువ్వేం చేస్తావు? తల కొట్టుకుంది, అంటే మీకు గోడతో లడాయి జరిగింది, ఆ గోడని కొడతారా ఏమిటి? అలాగే ఎక్కువగా క్లేశాలు చేయించేవన్నీ గోడలే. ఇందులో ఎదుటివాళ్ళని చూసేదేమిటి? మీకు మీరే అనుకోవాలి వీళ్ళు గోడల్లాంటివాళ్ళని. ఇక ఎటువంటి ఇబ్బందీ ఉండదు.

**ప్రశ్నకర్త :** మనం మౌనంగా ఉంటే వ్యతిరేక ప్రభావం పడుతుంది, 'తప్పంతా వీళ్ళదే' అని. అది ఇంకా క్లేశాన్ని కలుగజేస్తుంది.

**దాదాశ్రీ :** అంటే మీరు, 'నేను మౌనంగా ఉన్నాను కాబట్టి అలా జరిగింది' అని నమ్ముతున్నారు. రాత్రిపూట ఒక మనిషి లేచి, బాత్‌రూంకి వెళ్తూ చీకట్లో గోడకి గుద్దుకున్నాడనుకో, అక్కడ కూడా మీరు మౌనం వహించబట్టే గుద్దుకున్నారని అనుకుంటారా?

మౌనంగా ఉన్నా లేక ఏమైనా మాట్లాడినా, అతనికి ఏమాత్రం తగలదు. దానితో ఇచ్చిపుచ్చుకునేదేమీ ఉండదు. మనం మౌనంగా ఉంటేనే ఎదుటివారి మీద దాని ప్రభావం పడుతుందన్నదేమీ లేదు. మనం మాట్లాడటం వలనే దాని

ప్రభావం పడుతుందన్నది కూడా లేదు. 'ఓన్లీ సైంటిఫిక్ సర్కమ్‌స్టాన్షియల్ ఎవిడెన్స్' అది. ఎవరికీ అంత శక్తి లేదు. పూర్తిగా శక్తిహీనమైన జగత్తు ఇది. ఇందులో ఎవరు ఏం చేస్తారు? ఈ గోడకి ఆ శక్తే వుంటే, ఎదుటివారిలో కూడా అటువంటి శక్తే ఉంటుంది. మీ దగ్గర ఈ గోడని తిట్టిపోసే శక్తి వుందా? అలాగే ఎదుటివారి విషయంలో కూడా. ఇక దాని నిమిత్తంగా జరిగిన గుద్దుకోవటం ఏదైతే ఉందో, దాన్ని అది వదలదు, మీరు దాన్నుంచి తప్పించుకోలేరు. అనవసరంగా అరిచి గొడవచేసి లాభమేమిటి? దాని చేతిలో అధికారం లేనట్లుగానే మీరు కూడా గోడలా తయారవండి. మీరు మీ భార్యని తిడుతుంటే ఆమెలోని భగవాన్ నోట్ చేసుకుంటుంటాడు, ఇతను నన్ను తిడుతున్నాడు అని. ఒకవేళ ఆమె మిమ్మల్ని తిడుతుంటే మీరు గోడలా ఉండండి, మీలోని భగవాన్ అందుకు మీకు 'హెల్ప్' చేస్తారు.

అంటే, గోడ ఎప్పుడు మనకి తగులుతుందంటే, మన తప్పు ఉన్నపుడు. అందులో గోడ తప్పేమీ లేదు. అందువలన నన్ను అడుగుతుంటారు, 'ఈ మనుషులంతా గోడలన్నట్లేనా?' అని. అందుకు నేను, 'ఔను మనుషులే గోడలు' అని అంటాను. ఈ విషయాన్ని నేను గమనించి చెప్తున్నాను కాని, ఒట్టిగా చెప్పటం లేదు.

ఎవరితోనైనా అబిప్రాయభేదం రావటం, గోడకి కొట్టుకోవటం, ఈ రెండూ సమానమే. ఈ రెండిటిలో భేదమేమీ లేదు. గోడకి ఎవరైతే కొట్టుకుంటారో, వాళ్ళు అది కనపడక పోవటం వల్లనే అలా కొట్టుకుంటారు. అలాగే అభిప్రాయ భేదం కూడా చూడకపోవటం వల్లనే జరుగుతుంది. ముందు ఏం జరుగుతుందన్నది అతనికి కనపడలేదు. ముందుకెళ్ళిన తర్వాత అతనికి సొల్యూషన్ దొరకదు. అందుకే జగడం జరుగుతుంది. క్రోధం, మానం, మాయ, లోభం కూడా కనపడక పోవటం వలనే వస్తాయి. కనుక, ఈ విషయాన్ని గ్రహించాలి కదా! ఎవరికి దెబ్బ తగిలిందో తప్పు అతనిదే కదా! గోడదేం తప్పు? కనుక, ఈ ప్రపంచంలో అన్నీ గోడలే. గోడ తగిలితే దాని తప్పులెన్నటానికి పోరు కదా? అటువంటి దెబ్బలాటలలో మీరు పడరు కదా, 'నా మాటే సరియైనది' అంటూ. అదేవిధంగా,

అందరూ గోడ స్థితిలోనే ఉన్నారు. అందులో మన మాటని నెగ్గించుకోవలసిన అవసరం లేదు.

మీతో తలపడి ఘర్షణకి వచ్చినవారంతా గోడలుగా మీరు భావించాలి. మరి గుమ్మం ఎక్కడుందో దాన్ని వెతికితే, చీకట్లో కూడా గుమ్మం దొరుకుతుంది. ఇలా చేతులతో తడుముతూ తడుముతూ వెళ్తే గుమ్మం దొరుకుతుందా లేదా? ఇక అందులోంచి బయటపడు. కొట్టుకోవద్దు. 'నేను ఎవరితోనూ ఘర్షణలో పడకూడదు' అనే ఈ నియమాన్ని పాటించు.

## జీవితాన్ని ఇలా జీవించు

అదేమిటంటే, జీవితాన్ని జీవించటమే చేతకాదు. పెళ్ళి చేసుకోవటం కూడా రాలేదు. కష్టపడి పెళ్ళయింది. తండ్రి అవటం రాలేదు. కానీ ఎలాగో తండ్రి అయ్యాడు. ఇప్పుడు జీవితాన్ని, పిల్లలు ఆనందపడే విధంగా జీవించాలి. ఉదయాన్నే నిశ్చయించుకోవాలి, 'ఈ రోజు ఎవరితోను ఎదురుపడి ఘర్షణలోకి దిగకూడదు' అని. ఘర్షణ వలన ఏమైనా లాభమనేది ఉంటే నాకు చూపించు. ఏమిటి ఏమైనా లాభం ఉంటుందా?

**ప్రశ్నకర్త :** దుఃఖమే ఉంటుంది.

**దాదాశ్రీ :** దుఃఖం ఒక్కటే కాదు, ఘర్షణ వలన ఇప్పుడు దుఃఖం కలగటం సరే కాని, రోజంతా చెడిపోతుంది, మరుజన్మలో మానవత్వమే నశిస్తుంది. మానవత్వం ఎప్పుడుంటుంది? సజ్జనత ఉన్నపుడే మానవత్వం ఉంటుంది. కానీ పాశవత ఉంటూ మళ్ళీ మళ్ళీ ఎవరినైనా కష్టపెడుతూ, కొమ్ములను విసురుతూవుంటే, అక్కడ మళ్ళీ మానవత వస్తుందా? ఆవులు, గేదెలు కొమ్ములతో పొడుస్తుంటాయా లేక మనుషులు పొడుస్తారా?

**ప్రశ్నకర్త :** మనుషులే ఎక్కువగా పొడుస్తుంటారు.

**దాదాశ్రీ :** మనిషి పొడవటం మొదలుపెడితే అతనికి మళ్ళీ జంతుగతిలోకి పోవలసివస్తుంది. అంటే, అక్కడ రెండిటికి బదులు నాలుగు

కాళ్ళు, అదనంగా ఒక తోక లభిస్తుంది. అక్కడ అలాఇలా ఉంటుందా? దుఃఖం ఉండదా? చాల దుఃఖం ఉంటుంది. కాస్త అర్థం చేసుకోవాలి కదా! అలా ఎలా నడుస్తుంది?

## ఘర్షణపడటం మన అజ్ఞానమే

**ప్రశ్నకర్త :** స్వభావం కలవకపోవటం వలనే జీవితంలో ఘర్షణలు జరుగుతుంటాయి కదా?

**దాదాశ్రీ :** ఘర్షణ జరగటమే ప్రపంచం అంటే.

**ప్రశ్నకర్త :** ఘర్షణలకు కారణమేమిటి?

**దాదాశ్రీ :** అజ్ఞానం. మీకు ఇతరులతో జగడం జరుగుతూ వుంటున్నంత కాలం, అది మీ నిర్బలతకు సంకేతం. తప్పు లోకులది కాదు. ఘర్షణలో తప్పు మీదే. లోకుల తప్పేమీ లేనేలేదు. వాళ్ళు కావాలనే చేసున్నా సరే, అక్కడ మనం క్షమాపణ కోరుకోవాలి, 'భాయ్, ఇది నాకు అర్థం కాని విషయం' అని. లోకులు జగడం జరగనిచ్చేవారు కారు. ఘర్షణ ఉన్నచోట తప్పంతా మనదే.

**ప్రశ్నకర్త :** స్థంభం మధ్యలో ఉంది, ఘర్షణను నివారించాలి అంటే, అప్పుడు మనం ఒక పక్క నుంచి వెళ్ళిపోవాలి సరే కానీ, స్థంభమే వచ్చి మన మీద పడితే, అప్పుడేం చెయ్యాలి?

**దాదాశ్రీ :** పడితే తప్పించుకోండి.

**ప్రశ్నకర్త :** ఎంత తప్పించుకుందామని చూసినా స్థంభం మనకి తగలక మానదు. ఉదాహరణకి, భార్యే ఘర్షణపడుతుంది

**దాదాశ్రీ :** ఆమె అలా ఘర్షణపడ్డ సమయంలో, మీరేం చెయ్యాలన్నది అన్వేషించి పట్టుకోండి.

**ప్రశ్నకర్త :** ఎదుటి మనిషి నన్ను అవమానిస్తుంటే, మనం అవమానపాలవుతుంటే, అందుకు కారణం అహంకారమా?

**దాదాశ్రీ :** నిజానికి ఎదుటి మనిషి అవమానపరుస్తున్న సమయంలో అతను మన అహంకారాన్ని కరిగిస్తాడు– అది కూడా 'డ్రామాటిక్' అహంకారాన్ని. ఎక్సెస్‌గా ఉన్న అహంకారమే అంతా కరిగిపోతుంది. అందులో మనకి నష్టమేముంది? ఈ కర్మ మనలను వదలనివ్వదు. చిన్న పిల్లవాడు మన ఎదురుగా వచ్చినా, 'నన్ను వదిలించు' అనే మనం అనాలి.

## సముద్రంలా అంతా కడుపులో దాచుకో

**ప్రశ్నకర్త :** దాదా, వ్యవహారంలో వ్యూపాయింట్ ఘర్షణలో పెద్దలు చిన్నవాళ్ళ తప్పులను వెతుకుతారు. చిన్నవాళ్ళు తన కంటే చిన్నవాళ్ళ తప్పులను వెతుకుతారు. ఎందుకలా?

**దాదాశ్రీ :** అదేమిటంటే, పెద్దది చిన్నదాన్ని తింటుంది. పెద్దవాళ్లు చిన్నవాళ్ళలో తప్పులను వెతుకుతారు, దానికి బదులు మీరే ఒప్పుకోండి, ఇది నా తప్పే అని. తప్పుని స్వీకరిస్తే దాని పరిష్కారం వస్తుంది. 'నేను' ఏం చేస్తానంటే, ఇతరులు సహించలేని స్థితిలో ఉంటే, 'నేను' దాన్ని నామీద వేసుకుంటాను కాని ఇతరుల తప్పులను ఎంచను. ఇతరులకు దోషాన్ని ఎందుకు అంటగట్టాలి? నా దగ్గర సముద్రంలాంటి పొట్ట ఉంది. చూడు, బొంబాయిలోని అన్ని మురుగు కాలువల నీటినీ సముద్రం తనలో కలిపేసుకుంటుంది. మీరు కూడా అలాగే తాగెయ్యండి. దాని ప్రభావం ఈ పిల్లల మీద ఇతరులందరి మీద పడుతుంది. వాళ్ళు కూడా అది నేర్చుకుంటారు. పిల్లలకు కూడా అర్థమౌతుంది 'వీళ్ళ కడుపు సాగరంలాంటిది' అని. ఎంత వస్తే అంత జమచేసుకో. వ్యవహారంలో ఉన్న నియమం ఏమిటంటే, అవమానం చేసినవారు తన శక్తిని మనకి ఇచ్చివెళ్తారు. అందువలన అవమానాన్ని నవ్వుతూ స్వీకరించండి.

## న్యాయస్వరూపం, అక్కడి లెక్కలు నావే

**ప్రశ్నకర్త :** ఘర్షణలను నివారించి, సమభావంతో విషయాలను చక్కబరచటమే మన ప్రవృత్తి అయినప్పటికీ, ఎదుటి వ్యక్తి మనలను చికాకుపరచి, అవమానించినట్లయితే మనం ఏం చెయ్యాలి?

**దాదాశ్రీ :** ఏమీ లేదు. అదంతా మీ ఖాతాలోని లెక్క. అందువలన మీరు సమభావంతో అంతా చక్కదిద్దుకోవాలి అని మీరు నిశ్చయించుకోవాలి. మీరు చేసుకున్న నిశ్చయంతో మీరు ఉండండి, మన పజిల్‌ని మనమే సాల్వ్ చేసుకోవాలి.

**ప్రశ్నకర్త:** ఈ ఘర్షణలేవైతే ఉంటాయో, అవన్నీ 'వ్యవస్థిత' ఆధారంగానే జరుగుతాయి కదా?

**దాదాశ్రీ :** ఔను ఘర్షణలున్నాయే, అవి 'వ్యవస్థిత' (సైంటిఫిక్ సర్కమ్‌స్టాన్షియల్ ఎవిడెన్స్) ఆధారంగానే జరుగుతాయి కానీ అలా ఎప్పుడు అనగలం? ఘర్షణ జరిగిన తర్వాత. 'నేను ఘర్షణలోకి పోనేకూడదు' అని మీరు నిశ్చయించుకోవాలి. ఎదురుగా స్థంభం కనిపిస్తే మీరు అర్థం చేసుకోండి, 'ఇక్కడ స్థంభం ఉంది. తప్పుకుని పోవాలి కాని దానికి గుద్దుకోగూడదు' అని. అయినా గుద్దుకోవటం జరిగితే, 'ఇది వ్యవస్థితం' అని అనుకోవాలి మీరు. మొదటి నుంచే అలాగే 'వ్యవస్థితం' అని భావిస్తూ వెళ్ళినట్లయితే, అది 'వ్యవస్థిత' దురుపయోగం అనిపించుకుంటుంది.

## ఘర్షణతో హరిస్తాయి శక్తులు

ఆత్మ శక్తి అంతా నశిస్తుందీ అంటే అది ఘర్షణ వలనే. ఏమాత్రం ఘర్షణపడ్డా ఇక అంతే. ఎదుటి మనిషి ఘర్షణ పడుతుంటే మనం సంయమనంతో ఉండాలి. ఘర్షణ అనేదే జరుగకూడదు. ఈ శరీరం పోయినా పోనీకానీ, ఘర్షణకు దిగకూడదు. ఘర్షణ అనేదే లేకపోతే మనిషి మోక్షానికి పోతాడు. ఎవరైనా, 'నేను ఘర్షణలోకి పోగూడదు' అని ఈ మాత్రం తెలుసుకుంటే చాలు, అతనికిక

గురువు కాని, లేక మరి ఎవరి అవసరమూ ఉండదు. ఒకటి రెండు జన్మలలో నేరుగా మోక్షానికో పోతాడు. 'ఘర్షణకు పోనేగూడదు' అనేది మనసులో గట్టిగా వేసుకుని, నిశ్చయం చేసుకుంటే, అక్కడి నుంచి సమకిత అయిపోయారని తెలుసుకోండి! అంటే ఎవరికైనా సమకిత ప్రాప్తి జరగాలంటే, అందుకు నేను గ్యారెంటీ ఇస్తూ చెప్తాను, వెళ్ళు ఘర్షణ పడకూడదు అని నిశ్చయం చేసుకో. ఇక అప్పటి నుంచే సమకిత ఐపోతారు. దేహానికి తగిలి దెబ్బ తగిలితే మందుతో తగ్గిపోతుంది. కాని మనసులో పడిన మచ్చ, బుద్ధి మీద పడిన మచ్చలను ఎవరు తొలగిస్తారు? వేలాది జన్మలలోను అవి పోవు.

**ప్రశ్నకర్త :** ఘర్షణ, సంఘర్షణలలో మనసు, బుద్ధి మీద గాయమౌతుందా?

**దాదాశ్రీ :** అరె! మనసు బుద్ధి ఏమటి, పూర్తిగా అంతఃకరణమంతా గాయమౌతుంది, దాని ప్రభావం శరీరం మీదా పడుతుంది. ఘర్షణతో ఎన్ని నష్టాలో!

**ప్రశ్నకర్త :** ఘర్షణతో శక్తులన్నీ నష్టమౌతాయని మీరు అంటారు, జాగృతి వలన శక్తులన్నీ తిరిగివస్తాయా?

**దాదాశ్రీ :** శక్తులను గుంజుకోవలసిన అవసరమేమీ లేదు. శక్తులు ఎలాగూ ఉంటాయి. శక్తులు ఇప్పుడు ఉత్పన్నమౌతున్నాయి. ఇంతకు ముందు ఘర్షణ జరిగినపుడు జరిగిన నష్టం ఏదైతే ఉందో, అవే వెనక్కి తిరిగి వచ్చేస్తాయి. కానీ ఇప్పుడు ఇక మరో కొత్త ఘర్షణను మొదలుపెడితే, శక్తులు తిరిగి వెళ్ళిపోతాయి. వచ్చిన శక్తి కూడా పోతుంది. అయితే తన ప్రయత్నంగా ఘర్షణ జరగకుండా చూసుకుంటే, శక్తులు అలా ఉత్పన్నమౌతూనేవుంటాయి.

ప్రపంచంలో వైరంతోనే ఘర్షణ మొదలౌతుంది. ప్రపంచానికి ముఖ్య బీజమే వైరం. ఎవరిలోనైతే వైరం, ఘర్షణపడటం ఆగిపోతాయో, వారికి మోక్షం సంప్రాప్తిస్తుంది. ప్రేమ అడ్డుపడేది కాదు. వైరం పోతే ప్రేమ ఉత్పన్నమౌతుంది.

## కామన్‌సెన్స్ ఎవిరీవేర్ అప్లికబుల్

వ్యవహార శుద్ధి కోసం ఏం చెయ్యాలి? కంప్లీట్ 'కామన్‌సెన్స్' (పూర్తి వ్యావహారిక జ్ఞానం) రావాలి. స్థిరత, గంభీరత ఉండాలి. వ్యవహారంలో 'కామన్‌సెన్స్' అవసరం పడుతుంది. 'కామన్‌సెన్స్' అంటే, 'ఎవిరీవేర్ అప్లికబుల్' (ప్రతి చోట పనికివచ్చేది). స్వరూపజ్ఞానంతో పాటు 'కామన్‌సెన్స్' కూడా ఉంటే దేదీప్యమానమౌతుంది.

**ప్రశ్నకర్త :** 'కామన్‌సెన్స్' ఎలా ప్రకటితమౌతుంది?

**దాదాశ్రీ :** 'ఎవరు నాతో ఘర్షణ పడ్డా సరే నేను ఎవరితోనూ ఘర్షణ పడను' అనుకుంటూ జీవిస్తే, 'కామన్‌సెన్స్' ఉత్పన్నమౌతుంది. కాని మనం ఎవరితోనూ ఘర్షణ పడకూడదు. లేకపోతే 'కామన్‌సెన్స్' వెళ్ళిపోతుంది. మన తరపు నుంచి ఘర్షణ ఉండకూడదు.

ఎదుటివారి ఘర్షణ వలన మనలో 'కామన్‌సెన్స్' ఉత్పన్నమౌతుంది. ఈ ఆత్మశక్తి ఎలాంటిదంటే, ఘర్షణ సమయంలో ఎలా ప్రవర్తించాలి, అందుకు తగ్గ ఉపాయాలన్నిటినీ తెలియజేస్తుంది. ఒకసారి వాటిని చూసిన తర్వాత ఇక ఆ జ్ఞానం ఎన్నటికీ పోదు. అలా చేస్తూ చేస్తూ 'కామన్‌సెన్స్' పెరుగుతూపోతుంది. నాకు ఎవరితోనూ ఘర్షణ జరగదు. అందుకు కారణం నాలో ఉన్న అధిక 'కామన్‌సెన్స్'. కనుక మీరు చెప్పబోతున్న విషయం నాకు వెంటనే అర్థమౌతుంది. లోకులకు అనిపిస్తుంటుంది, 'దాదా పనికిరాని మాటలు చెప్తున్నారు అని' వెంటనే నాకు అర్థమౌతుంది ఈ పనికిరాని మాటలు అన్నది నిజానికి పనికిరానివి కావు అని. ప్రాపంచికంగా పనికిరాని మాట కాదు, ధార్మికంగా పనికిరాని మాట కాదు, ఆత్మపరంగా చూస్తే పనికిరాని మాట అసలే కాదు. అందరికీ ఏమనిపిస్తుందంటే, ఆత్మకి ప్రతికూలంగా చేస్తున్నారని. కాని నాకు ఇందులో ఆత్మకి అనుకూలమైనది కనిపిస్తుంది. అంత ఉంటుంది 'కామన్‌సెన్స్' ప్రభావం. అందుకే నేను 'కామన్‌సెన్స్' అనే పదానికి అర్థం 'ఎవిరివేర్ అప్లికబుల్' అని రాసాను. ఈ కాలపు జనరేషన్‌లో 'కామన్‌సెన్స్' అనేది ఎక్కడా లేదు. జెనరేషన్ టు జెనరేషన్, 'కామన్‌సెన్స్' తగ్గుతూవస్తోంది.

మన ఈ (ఆత్మ) విజ్ఞానం ప్రాప్తించిన తర్వాత మనుషులు ఇలా జీవించగలుగుతారు. లేదా సాధారణ మనుషులలో ఒకటీ అరా మనిషి ఇలా జీవించగలుగుతాడు. అటువంటి పుణ్యాత్ములు కూడా ఉంటారు. కానీ అలాంటి వాళ్ళు కొన్ని చోట్లలోనే ఉంటారు. ప్రతిచోట ఉండరు.

**ప్రశ్నకర్త :** ఒక లేయర్ నుంచి మరో లేయర్‌కి మధ్య చాల ఎక్కువ ఖాళీ ఉండటమే, అన్ని రకాల ఘర్షణలకూ కారణం కదా?

**దాదాశ్రీ :** ఘర్షణే ప్రగతి! ఎన్ని రకాల కష్టాలుంటే, ఘర్షణలుంటే, పైకి ఎదగటానికి మార్గం అంతగా లభిస్తుంది. ఘర్షణే లేకపోతే ఎక్కడివాళ్ళు అక్కడే ఉండిపోతారు. అందుకే లోకులు ఘర్షణలను వెతుక్కుంటారు.

## ఘర్షణ నుంచి ప్రగతి పథానికి

**ప్రశ్నకర్త :** ఘర్షణ ప్రగతి కోసమే అనుకుంటూ ఎవరైనా దాన్ని వెతుక్కుంటూవుంటే, ఏం ప్రగతి వస్తుంది?

**దాదాశ్రీ :** కానీ వాళ్ళు అలా అనుకుని వెతుక్కోరు. భగవాన్ పైకి తీసుకునిరావటంలేదు ఘర్షణే పైకి తీసుకునివస్తోంది. ఘర్షణ ఒక హద్దు వరకు పైకి తీసుకునివస్తుంది. ఆ తర్వాత జ్ఞాని ఎవరైనా దొరికితేనే పనిజరుగుతుంది. ఘర్షణ అనేది ప్రాకృతికంగా జరుగుతుంది, నదీ ప్రవాహం వలన రాళ్ళు నున్నగా గుండ్రంగా ఆకారం తేలినట్లు.

**ప్రశ్నకర్త :** ఘర్షణ, సంఘర్షణలలో తేడా ఏమిటి?

**దాదాశ్రీ :** నిర్జీవ వస్తువులు తగిలితే అది ఘర్షణ, జీవితో ఘర్షణ సంఘర్షణ అనబడుతుంది.

**ప్రశ్నకర్త :** సంఘర్షణ వలన ఆత్మశక్తి నిలిచిపోతుందికదా?

**దాదాశ్రీ :** ఔను నిజమే! సంఘర్షణలో ఆ భావాన్ని తొలగించుకోమని నేను అంటే అందులో నష్టమేమీ లేదు. కానీ, 'మనం సంఘర్షణ చేయాలి'.

'మీలో సంఘర్షణ చేస్తున్న భావం ఉండగూడదు. కాని ఈ చందూలాల్ (మీ సొంత పేరనుకోండి), సంఘర్షణ పడనీయండి కానీ, మీ భావం అడ్డుపడేంత ఉండగూడదు.

## ఘర్షణ చేయించేది ప్రకృతి

**ప్రశ్నకర్త :** ఘర్షణ చేయించేది ఏది జడమా లేక చేతనా?

**దాదాశ్రీ :** అంతకు ముందు జరిగిన ఘర్షణే తిరిగి ఘర్షణ చేయిస్తుంది. జడమా లేక చేతనా అనే ప్రశ్నే ఇందులో ఉండదు. ఆత్మ ఇందులో కలుగజేసుకోదు. ఈ ఘర్షణను కలిగించేదంతా పుద్గల్. కానీ ఇంతకు ముందు జరిగిన ఘర్షణ ఏదైతే ఉందో అదే మళ్ళీ ఘర్షణ కలిగిస్తుంది. అంతకు ముందు ఘర్షణ పూర్తయినవారికి, మళ్ళీ వాళ్ళతో ఘర్షణ జరగదు. లేకపోతే ఘర్షణ మీద ఘర్షణ, దాని మీద మళ్ళీ ఘర్షణ, అలా పెరుగుతూపోతూనేవుంటుంది.

పుద్గల్ అంటే అర్థమేమిటి? అది పూర్తిగా జడం కాదు. అది చేతన మిశ్రమం. దాన్ని విభావిక పుద్గల్ అంటారు. విభావికమంటే, విశేష భావంతో పరిణామం చెందిన పుద్గల్. అదే అన్నీ చేయిస్తుంది. శుద్ధ పుద్గల్ ఏదైతే ఉందో ఆ పుద్గల్ అలా చేయించదు. ఈ పుద్గల్ మిశ్రమైన చేతన. ఆత్మ విశేష భావం, జడం విశేషభావం రెండూ కలిసి మూడో రూపం దాల్చింది. ప్రకృతి స్వరూపమైంది. అదే ఘర్షణంతా చేయించేది.

**ప్రశ్నకర్త :** ఘర్షణ లేకపోవటం అంటే అది నిజమైన అహింసా భావం తలెత్తటమా?

**దాదాశ్రీ :** కాదు. అలా ఏమీ కాదు. కానీ దాదాజీ నుండి తెలుసుకున్నది ఏమిటంటే, ఈ గోడను కొట్టుకుంటే ఇంత లాభం కలిగినపుడు, భగవాన్‌తో ఢీకొంటే ఎంత లాభం ఉంటుందో! ఈ మాత్రం ప్రమాదాన్ని అర్థం చేసుకుంటే చాలు మనలో పరివర్తన కలుగుతుంది.

అహింసను పూర్తిగా అర్థం చేసుకోలేము. దాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకోవటం కష్టం. దానికి బదులుగా 'ఎప్పుడూ ఘర్షణలోకి వెళ్ళగూడదు' అనేది పట్టుకుంటే ఏమౌతుందో తెలుసా, శక్తులు ఆదా అవుతాయి, రోజురోజుకీ పెరుగుతూపోతుంటాయి. ఇక ఘర్షణ వలన జరిగే నష్టం ఉండదు. ఎప్పుడైనా ఘర్షణ జరిగితే, ఆ ఘర్షణ తర్వాత ప్రతిక్రమణ చేస్తే అది తుడిచిపెట్టుకుపోతుంది. అందుకే ఏమనుకోవాలంటే, ఇక్కడ జరిగే ఘర్షణకి అక్కడ ప్రతిక్రమణ చేయాలి అని. లేకపోతే చాల ప్రమాదకరం. ఈ జ్ఞానంతో మోక్షంలోకి ఎలాగూ పోతావు. కానీ ఘర్షణ వలన మోక్షానికి పోతూవుంటే చాల అవరోధాలు ఎదురౌతాయి, ఆలస్యం కూడా అవుతుంది.

ఈ గోడ గురించి వ్యతిరేకపు ఆలోచనలే వస్తే ఏం నష్టం లేదు. ఎందుకంటే అది ఏకపక్షమైన నష్టం. కానీ ఎవరైనా జీవించివున్న వ్యక్తిపట్ల వ్యతిరేకమైన ఆలోచనలు వస్తే అది ప్రమాదం. నష్టం రెండువైపులా ఉంటుంది. కాని మనం అందుకు ప్రతిక్రమణ చేసినట్లయితే, ఆ దోషమంతా తొలగిపోతుంది. అందువలన ఎక్కడెక్కడైతే ఘర్షణలు జరుగుతుంటాయో, అక్కడల్లా ప్రతిక్రమణ చెయ్యండి. దానితో ఘర్షణ పోతుంది.

## సమ్యక్‌జ్ఞానంతోనే సమాధానం

**ప్రశ్నకర్త:** దాదాజీ, ఈ అహంకారమనేది చాలసార్లు ఇంట్లో కూడా వర్తిస్తుంది, సంస్థలోనూ వర్తిస్తుంది. దాదాజీ పని చేస్తుంటే అప్పుడు కూడా మధ్యలో అహంకారం తగిలితే అక్కడ కూడా వర్తిస్తుంది. అక్కడ కూడా సమాధానం కావాలి కదా?

**దాదాశ్రీ:** ఔను. సమాధానం ఉండాలి. నా దగ్గర 'జ్ఞానానికి చెందిన' సమాధానం తీసుకుంటారు. కానీ జ్ఞానం లేనిచోట ఏ సమాధానం తీసుకుంటారు? అక్కడ మళ్ళీ వేర్పాటు జరుగుతుంది, మనసు దాన్నుంచి వేరవుతూవుంటుంది. నా దగ్గర వేర్పాటు అనేది ఉండదు.

**ప్రశ్నకర్త :** కానీ దాదాజీ, ఘర్షణ ఉండగూడదు కదా?

**దాదాశ్రీ :** ఘర్షణ స్వాభావికం. అలా 'సరుకు' నింపుకుని వచ్చారు కనుకనే అలా అవుతుంటుంది. అలాంటి సరుకుని తీసుకునివచ్చి ఉండకపోతే అలా జరిగివుండేది కాదు. కనుక, మనం అర్థం చేసుకోవలసింది ఏమిటంటే, 'ఈ భాయ్ అలవాటే అంత' అని. మనం అలా అర్థం చేసుకున్నట్లయితే, మన మీద ఎటువంటి ప్రభావమూ పడదు. ఎందుకంటే అలవాటు అలవాటుపడ్డవానిది, (పూర్వ సంచిత సంస్కారం కలిగిన జీవికి), 'నేను' శుద్ధాత్మని! దానితో అది ఇక సమసిపోతుంది. మీరు అక్కడే ఆగిపోతే జంఝూటంలో పడతారు. ఇకపోతే ఘర్షణలు జరుగుతూనేవుంటాయి. ఘర్షణలు ఉండనేవుండవన్న మాటే ఉండదు. కానీ చూడవలసింది ఏమిటంటే, ఆ ఘర్షణ కారణంగా మనం ఒకరికొకరం దూరమైపోగూడదు. అలా అయితే భార్యాభర్తల మధ్య కూడా అవుతుంది కాని మళ్ళీ కలిసిపోతారు కదా! అలా జరుగుతుంటుంది. ఇందులో ఎవరి మీద ఎలాంటి వత్తిడి చెయ్యలేదు, 'నువ్వు ఘర్షణ పడవద్దు' అని.

**ప్రశ్నకర్త :** కానీ దాదాజీ, ఘర్షణ పడకూడదు అనే భావన నిరంతరం ఉండాలి కదా!

**దాదాశ్రీ :** ఔను. ఉండాలి. చెయ్యాల్సింది అదే కదా! దానికోసం ప్రతిక్రమణ చెయ్యాలి, దానిపట్ల భావం ఏర్పరచుకోవాలి! మరోసారి అలా జరిగితే మళ్ళీ ప్రతిక్రమణ చెయ్యాలి. ఎందుకంటే ఒక పొర వీడిపోతుంది, తర్వాత మరో పొర వీడిపోతుంది. అలా పొరలతో కూడుకున్నది కదా? నాకైతే ఘర్షణ జరిగినప్పుడు, ఈ రోజు మంచి జ్ఞానమే లభించింది అని నోట్ చేసుకుంటాను. ఘర్షణ వలన పడిపోరు. జాగృతిలోనే ఉంటారు కదా! అది ఆత్మకి విటమిన్ లాంటిది. అంటే, ఈ ఘర్షణ వలన నష్టమేమీ లేదు. ఘర్షణ తర్వాత ఒకరికొకరు దూరం కాకుండా ఉంటే అదే పురుషార్థం. ఒకవేళ ఎదుటివారి నుండి మన మనసు వేరవుతూవున్నట్లయితే ప్రతిక్రమణ చేసి దారిలోకి తీసుకునిరావాలి. నేను వీళ్ళందరితో ఎలా కలిసిపోయి వుంటాననుకుంటున్నారు? మీతో కూడా

కలిసిపోతాను కదా, కాదా? మాటలతోనే ఘర్షణ మొదలౌతుంటుంది. నాకు ఎక్కువగా మాట్లాడవలసివస్తుంటుంది. అయినా ఘర్షణ జరగదు కదా!

ఘర్షణైతే జరుగుతుంటుంది. గిన్నెలు ఒకదానికొకటి తగులుతాయా లేదా? ఘర్షణ పుద్గల్ స్వభావం. అయితే అలా 'సరుకు' నిండివుంటే! నిండి లేక పోతే ఉండదు. మాకు కూడా ఘర్షణ జరుగుతుండేది. కానీ జ్ఞానం తర్వాత ఘర్షణ రాలేదు. ఎందుకంటే నా జ్ఞాన అనుభవం జ్ఞానం, ఆ జ్ఞానంతో నేను అంతా తొలగించేసుకున్నాను, మీకేమో తొలగించుకోవలసింది ఇంకా ఉంది.

## ప్రతిక్రమణతో దోషమంతా శుభ్రమౌతుంది

ఎవరితోనైనా ఘర్షణలోకి వచ్చినపుడు దోషం బయటపడుతుంది, అలా రాకపోతే దోషం కప్పబడివుంటుంది. ప్రతిరోజు యాభై యాభై దోషాలు కనిపిస్తున్నట్లయితే అర్థం చేసుకోండి, పూర్ణాహుతి దగ్గర్లోకి వస్తున్నదని.

అందువలన ఎక్కడుంటే అక్కడ ఘర్షణ లేకుండా చూసుకోవాలి. ఘర్షణ వలన ఈ లోకంలో అంతా చెడగొట్టుకోవటమే కాదు, పరలోకంలో కూడా అంతా చెడగొట్టుకుంటారు. ఈ లోకంలో చెడగొట్టుకున్నవారు పరలోకంలో చెడగొట్టుకోకుండా ఉండలేరు. ఈ లోకంలో బాగుచేసుకున్నవారికి, పరలోకం కూడా బాగుపడుతుంది. ఈ జన్మలో ఎటువంటి అవరోధాలు లేకపోతే, పరలోకంలో కూడా అవరోధాలుండవని అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ అవరోధాలను పెట్టుకుంటే, అవన్నీ అక్కడికి కూడా వస్తాయి.

## మూడు జన్మలకు గ్యారెంటీ

ఎవరికైతే ఘర్షణలు ఉండవో వారికి మూడు జన్మలలో మోక్షం కలుగుతుంది. ఈ మాటకి గ్యారెంటీ నేనిస్తాను. ఘర్షణ జరిగితే, ప్రతిక్రమణ చెయ్యండి. ఘర్షణ పుద్గల్ ది. పుద్గల్ కి పుద్గల్ తో జరిగిన ఘర్షణ, ప్రతిక్రమణతో నశిస్తుంది.

ఎదుటి మనిషి 'భాగహారం' చేస్తే మనం 'గుణకారం' చెయ్యాలి. అప్పుడే శేషం లేకుండా పోతుంది. ఎదుటి మనిషి గురించి, 'అతను నా గురించి ఇలా అన్నాడు, అలా అన్నాడు' అని ఆలోచించటమే తప్పు. అదే తప్పు. ఇక్కడ దార్లో పోతుంటే చెట్టు తగిలితే దానితో దెబ్బలాడరెందుకు? చెట్టుని జడమని ఎలా అంటారు? తగిలేవన్నీ చెట్లే. ఆవు కాలు మనమీద పడితే, అప్పుడు మనమేమైనా అంటామా? అలాగే ఈ మనుషులందరితోను. 'జ్ఞాని పురుష్' అందరినీ ఎలా క్షమిస్తారు? పాపం వీళ్ళకేమీ తెలియదు, చెట్టులాంటివారు అని అనుకుంటారు. తెలిసినవాడికైతే చెప్పే పనే లేదు. అతను లోలోపలే వెంటనే ప్రతిక్రమణ చేస్తుంటాడు.

## ఆసక్తి ఉన్నచోటే రియాక్షన్

**ప్రశ్నకర్త:** కానీ చాలాసార్లు మనం ద్వేషం పెట్టుకోదలచుకోకపోయినా, ద్వేషం కలుగుతుంది. దానికి కారణమేమిటి?

**దాదాశ్రీ:** ఎవరితో?

**ప్రశ్నకర్త:** భర్తతో అలా జరిగితే?

**దాదాశ్రీ:** దాన్ని ద్వేషం అనరు. ఆసక్తితో ఉన్న ప్రేమ, ఎల్లప్పుడూ రియాక్షనరీయే అవుతుంది. అందువలన ఒకరు కోపగించుకుంటే, తిరిగి వెనక్కి వెళ్తారు. వెనక్కి వెళ్ళటం ఎందుకంటే, కొద్దిసేపు దూరంగా ఉంటారు కనుక తిరిగి ప్రేమ మళ్ళీ ఉబుకుతుంది. తిరిగి ప్రేమ పెరిగిన తర్వాత మళ్ళీ ఘర్షణ మొదలౌతుంది. దానితో తిరిగి ప్రేమ పెరుగుతుంది. ప్రేమ అత్యధికంగా ఉన్నచోట జగడాలు జరుగుతాయి. అంటే ఎక్కడైతే జగడాలు జరుగుతుంటాయో, అక్కడ వారి లోపల్లోపల ప్రేమ ఉందన్నమాట. ప్రేమ ఉండబట్టే జగడాలు జరుగుతాయి. పూర్వ జన్మ ప్రేమ అయినా జగడం జరుగుతుంది. చాల ఎక్కువగా ప్రేమ ఉండబట్టే కాని లేకపోతే జగడం ఉండదు. ఈ జగడం స్వరూపమే అలాంటిది.

దీన్ని మనుషులు ఏమంటారు? 'ఘర్షణ వలనే మామధ్య ప్రేమ ఉంది' అనే ఈ మాటలో నిజం ఉంది. ఆసక్తి ఘర్షణ వలనే జరిగింది. ఘర్షణ తక్కువగా

ఉన్నచోట ఆసక్తి ఉండదు. ఏ ఇంట్లోనైతే భార్యాభర్తల మధ్య ఘర్షణ తక్కువగా ఉంటుందో, అక్కడ ఆసక్తి తక్కువగా ఉంటుందని అర్థం చేసుకోండి. అర్థం అయింది కదూ నేను చెప్పిన ఈ మాట?

**ప్రశ్నకర్త :** ప్రాపంచిక వ్యవహారాలలో అహంకారం ఉన్నట్లయితే, దానివలన నిప్పురవ్వలు బాగా లేస్తుంటాయి.

**దాదాశ్రీ :** అవి అహంకార నిప్పురవ్వలు కావు. అవి చూడటానికి అహంకారం వలన చెలరేగిన నిప్పురవ్వల లాగానే ఉంటాయి కాని, కాని అవి విషయాలకు (వికారాలకు) లోబటివుంటాయి. విషయం లేకపోతే అవి కూడా ఉండవు. విషయం ఆగిపోతే, ఆ తర్వాత చరిత్ర మొత్తం ఆగిపోతుంది. అందువలన, ఎవరైనా సంవత్సరంపాటైనా బ్రహ్మచర్య వ్రతాన్ని ఆచరించినట్లయితే, ఆ తర్వాత అతన్ని నేను అడిగితే అతను, 'జీవితంలో ఏమాత్రం ఘర్షణ లేదు, నసుగుళ్ళు లేవు, చిటపటలు లేవు, ఏమీ లేవు, స్టాండ్‌స్టిల్' అన్నాడు. అప్పుడు నేను అడుగుతాను. నాకు తెలుసు అలాగే జరుగుతుందని. అంటే ఇది విషయ కారణంగానే జరుగుతుంది.

**ప్రశ్నకర్త :** అంతకు ముందు మేము, ఇంటి పనుల వత్తిడి వలన ఘర్షణ వస్తుందని అనుకునేవాళ్ళం. కానీ, ఇంటి పనులలో సాయం చేసినప్పటికీ ఘర్షణ వస్తుండేది.

**దాదాశ్రీ :** ఆ ఘర్షణలన్నీ జరిగేవే. వికార కారణంగా ఉన్నంతకాలం, ఆ సంబంధం ఉన్నంతకాలం, ఘర్షణలు ఉంటాయి. అది ఘర్షణకు మూల కారణం. ఎవరైతే విషయవాంఛలను జయించారో, అతనిని ఎవరూ ఓడించలేరు. ఎవరూ అతని పేరే ఎత్తలేరు. అతని ప్రభావం పడుతుంది.

## ఘర్షణ- స్థూలం నుంచి సూక్ష్మం వరకు

**ప్రశ్నకర్త :** 'ఘర్షణను నివారించండి' అనేది మీ సూత్రం. 'ఈ సూత్రాన్ని ఆరాధిస్తూపోతే అది త్వరగా మోక్షానికి తీసుకెళ్తుంది. అందులో ముందుగా

స్థూల ఘర్షణను నివారించాలి, తర్వాత నెమ్మదినెమ్మదిగా ముందుకు సాగుతూ సూక్ష్మ ఘర్షణను నివారించాలి' ఇదేమిటో కాస్త వివరించరూ?

**దాదాశ్రీ :** దాన్ని పాటించటం వలన బుద్ధిసూక్ష్మత పెరుగుతుంది. అలా ముందుకు సాగుతూవుంటే, అతనికి ఎవరూ ఏమీ నేర్పించనక్కర్లేదు. తనంతటతానుగానే తెలుస్తాయి. ఈ వాక్యమే అలాంటిది త్వరగా మోక్షానికి తీసుకునిపోతుంది.

రెండవ సూత్రం– 'తను చేసిన తప్పుకే తాను అనుభవిస్తాడు' ఇది కూడా మోక్షానికి తీసుకునిపోతుంది. అందుకు గ్యారెంటీ నాది.

**ప్రశ్నకర్త :** పాము, స్థంభాల ఉదాహరణిచ్చారు కదా అవి స్థూల ఘర్షణకి ఉదాహరణలు. మరి సూక్ష్మ, సూక్ష్మతర, సూక్ష్మతమ ఉదాహరణలు ఇవ్వండి. సూక్ష్మ ఘర్షణ ఎలా ఉంటుంది?

**దాదాశ్రీ :** మీ ఫాదర్‌తో జరిగేదంతా సూక్ష్మ ఘర్షణ.

**ప్రశ్నకర్త :** సూక్ష్మమంటే మానసికమా? మాటలతో జరిగేది కూడా సూక్ష్మంలోకే పోతుందా?

**దాదాశ్రీ :** అది స్థూలం. ఎదుటివారికి తెలియకుండా, కనపడకుండా ఉండేవన్నీ సూక్ష్మ ఘర్షణలలోకి వస్తాయి.

**ప్రశ్నకర్త :** ఆ సూక్ష్మ ఘర్షణను ఎలా నివారించాలి?

**దాదాశ్రీ :** ముందు స్థూలం, తర్వాత సూక్ష్మం, ఆ తర్వాత సూక్ష్మతరం చివరకు సూక్ష్మతమమైన ఘర్షణను నివారించాలి.

**ప్రశ్నకర్త :** సూక్ష్మతర ఘర్షణ అని దేన్ని అంటారు?

**దాదాశ్రీ :** నువ్వు ఎవరినైనా కొట్టి, ఆ మనిషి తన జ్ఞానంతో 'తను ఒక శుద్ధాత్మ, 'వ్యవస్థితి శక్తి' తనను కొడుతున్నది' అని చూస్తూ, మనసులో ఏ కొద్దిగైనా దోషాన్ని చూసినట్లయితే అది సూక్ష్మతర ఘర్షణ.

**ప్రశ్నకర్త :** మళ్ళీ చెప్పండి. సరిగ్గా అర్థం కాలేదు.

**దాదాశ్రీ :** నువ్వు అందరి దోషాలనూ చూస్తుంటావు కదా! అది సూక్ష్మతర ఘర్షణ.

**ప్రశ్నకర్త :** అంటే, ఇతరుల దోషాలను చూడటం సూక్ష్మతర ఘర్షణా?

**దాదాశ్రీ :** అలా కాదు. నువ్వు ముందుగా నిశ్చయించుకున్నావనుకో, ఇతరుల దోషమే లేదు అని, అయినా దోషాన్ని చూసినట్లయితే అది సూక్ష్మతర ఘర్షణ. ఎందుకంటే అది శుద్ధాత్మ, దోషం వేరుగా ఉంటుంది.

**ప్రశ్నకర్త :** మరి దాన్నే మానసిక ఘర్షణ అంటారా?

**దాదాశ్రీ :** ఆ మానసికం అంతా పూర్తిగా సూక్ష్మంలోకే పోయింది.

**ప్రశ్నకర్త :** అయితే ఈ రెండిటి మధ్య తేడా ఏమిటి?

**దాదాశ్రీ :** ఇది మనసుని మించిన విషయం.

**ప్రశ్నకర్త :** అంటే ఇది సూక్ష్మతర ఘర్షణ. అదే సమయంలో దానితోపాటు సూక్ష్మ ఘర్షణ కూడా ఉంటుంది కదా?

**దాదాశ్రీ :** దాన్ని మనం చూడొద్దు. సూక్ష్మం వేరు, సూక్ష్మతరం వేరు. సూక్ష్మతమం చిట్టచివరిది.

**ప్రశ్నకర్త :** ఒకసారి సత్సంగంలో ఇలాంటి సంగతే వచ్చింది- చందూలాల్‌తో తన్మయాకారులవటం సూక్ష్మతమ ఘర్షణ అని.

**దాదాశ్రీ :** ఔను. సూక్ష్మతమ ఘర్షణ. దాన్ని నివారించాలి. పొరపాటున తన్మయాకారులైతే, తర్వాత తెలుస్తుంది కదా తప్పు జరిగిందని.

**ప్రశ్నకర్త :** అప్పుడు ఆ ఘర్షణను నివారించే ఉపాయం కేవలం ప్రతిక్రమణేనా లేకపోతే మరేమైనా ఉందా?

**దాదాశ్రీ :** వేరే ఆయుధం మరేదీ లేనేలేదు. మన నౌకల్మే కూడా ప్రతిక్రమణే. వేరే ఏవిధమైన ఆయుధం లేదు. ఈ ప్రపంచంలో ప్రతిక్రమణ తప్ప వేరే ఏ సాధనం లేదు. అది ఉచ్ఛతమ సాధనం. ఎందుకంటే ప్రపంచమంతా అతిక్రమణతోనే నిర్మించబడింది.

**ప్రశ్నకర్త :** ఇదెంత విస్మయకారకమైనది! 'జరిగిందే న్యాయం', 'అనుభవించేది తన తప్పులకే', ఈ మాటలన్నీ ఒక్కొక్కటి అద్భుతమైనవి. దాదాజీ సాక్షిగా ప్రతిక్రమణ చేస్తారు కదా, మరి ఆయన స్పందన చేరుకోవచ్చు.

**దాదాశ్రీ :** ఔను. నిజమే. స్పందన వెంటనే చేరుకుంటుంది, ఇక దాని పరిణామం కూడా వస్తుంది. దాని ప్రభావం వచ్చిందనే భరోసా కూడా మనకి కలుగుతుంది.

**ప్రశ్నకర్త :** కానీ దాదాజీ, ప్రతిక్రమణ అంత త్వరగా జరిగిపోతుంది, అదే క్షణంలో! ఇది చాల అద్భుతం దాదాజీ!! దాదాజీ కృప అద్భుతమైనది!!!

**దాదాశ్రీ :** ఔను. ఇది అద్భుతమైనది, సైంటిఫిక్ విషయం.

**-జై సచ్చిదానంద్**

# శుద్ధాత్మకి ప్రార్థన

హే అంతర్యామీ పరమాత్మా! నీవు నాలో ఉన్నవిధంగానే జీవులందరిలో విరాజమానమై వున్నావు. నీ యొక్క దివ్య స్వరూపమే నా నిజ స్వరూపము. నా నిజ స్వరూపము పవిత్ర ఆత్మ.

హే శుద్దాత్మ భగవాన్! నేను నీకు అభేదభావముతో అత్యంతభక్తి పూర్వకంగా నమస్కరించుచున్నాను.

అజ్ఞానవశాత్తు నేను చేసిన తప్పులనన్నింటిని ❖ నీ ముందు ఒప్పుకొనుచున్నాను. నేను ఈ తప్పులకు పశ్చాత్తాపం చెందుతూ నీ క్షమకై అర్థిస్తున్నాను. ప్రభూ! దయతో నన్ను క్షమించు, నన్ను క్షమించు, నన్ను క్షమించు. ఆ తప్పులను మరల చేయకుండునట్లు నాకు శక్తిని ప్రసాదించు.

హే శుద్దాత్మ భగవాన్! మాకు నీతోగల భేద భావము తొలగిపోయి మేమందరము నీతో అభేదతను పొందునట్లు ఆశీర్వదించు. మేము సదా నీతో అభేదతతో తన్మయాకారతను చెందెదము గాక!

(❖ గతంలో నీవు చేసిన తప్పులను గుర్తు తెచ్చుకోవాలి)

# ప్రతిక్రమణ : దివ్యమైన క్షమాపణా విధానము

నేను దాదా భగవాన్ సాక్షిగా ❖...................... యొక్క మనోవచన కాయము కంటె పూర్తిగా వేరైన పవిత్రాత్మకు నమస్కరించుచున్నాను.

నేను నా తప్పులను జ్ఞప్తికి తెచ్చుకొన్నాను (ఆలోచన) ❖❖

ఆ తప్పులకై నేను క్షమాపణ కోరుచున్నాను (ప్రతిక్రమణ)

ఆ తప్పులను మరల చేయనని దృఢముగా నిశ్చయించుకొనుచున్నాను (ప్రత్యాఖ్యాన్)

ప్రియాతి ప్రియమైన దాదాభగవాన్! ఈ దృఢ నిశ్చయమును పాలించు శక్తిని నాకు అనుగ్రహించు.

❖ మీ వలన గాయపడిన వ్యక్తి పేరు

❖❖ ఆ వ్యక్తిపట్ల మీరు ఒనర్చిన దోషాలను గుర్తుచేసుకోవాలి.

# తెలుగులో దాదా భగవాన్ పుస్తకాలు

| | |
|---|---|
| 1. | అన్ని చోట్లా సర్దుబాటు |
| 2. | విభేదాలను తొలగించడానికి |
| 3. | ఎలాగైనా జస్టిస్ జరిగింది |
| 4. | బాధితుడు తప్పిదము |
| 5. | క్రోధం |
| 6. | చింత |
| 7. | నేను ఎవరు? |
| 8. | భావనతో మెరుగుపడతాయి జన్మ-జన్మలు |
| 9. | మృత్యు సమయం దానికి ముందు, దాని తర్వాత... |
| 10. | ఆత్మ సాక్షాత్కారం |
| 11. | మానవ ధర్మం |
| 12. | సేవ, పరోపకారం |
| 13. | ప్రతిక్రమణ |
| 14. | భార్యాభర్తల దివ్య వ్యవహారం |
| 15. | అంతఃకరణ స్వరూపం |
| 16. | పాప-పుణ్యం |
| 17. | తల్లి-తండ్రి, పిల్లల వ్యవహారం |

❖ తెలుగులో మరిన్ని పుస్తకాలు జోడించబడుతున్నాయి మరియు త్వరలో అందుబాటులోకి వస్తాయి.

❖ దాదా భగవాన్ పుస్తకాలు వివిధ భాషలలో అందుబాటులో ఉన్నాయి. గుజరాతీ, హిందీ, ఇంగ్లీష్, మరాఠీ, తెలుగు, కన్నడ, ఒరియా, మలయాళం, బెంగాలీ, పంజాబీ, అస్సామీ, తమిళం, జర్మన్, స్పానిష్, రష్యన్, మొదలైనవి.

❖ 'దాదావాణి' పత్రిక ప్రతి నెలా మూడు భాషలలో ప్రచురితమవుతుంది : గుజరాతీ, హిందీ & ఇంగ్లీష్.

❖ అన్ని దాదా భగవాన్ పుస్తకాలు మరియు మ్యాగజైన్‌లు ఆన్‌లైన్ పుస్తక దుకాణంలో కూడా అందుబాటులో ఉన్నాయి : https://store.dadabhagwan.org

# దాదా భగవాన్ ఫౌండేషన్ తెలుగు యూట్యూబ్ ఛానల్




❖ ఇది అడాలజ్ దాదా భగవాన్ ఫౌండేషన్ యొక్క అధికారిక తెలుగు యూట్యూబ్ ఛానెల్.

❖ దిగువ లింక్ నుండి తెలుగు భాషలో సత్సంగ వీడియోలను చూడండి.

**‘Dada Bhagwan Foundation Telugu’ Channel:**

https://dbf.adalaj.org/yttelugu

*Open Link OR*

*Scan QR*

YouTube

---

*Dada Bhagwan Foundation Youtube video channels are available in other regional languages: Gujarati, Hindi, Marathi, Bengali, Tamil, Telugu, Kannada, Malayalam, Spanish, Portuguese, etc.*

## Contact details

### Dada Bhagwan Parivar


**Adalaj:** (Main Center) **Trimandir,** Simandhar City, Ahmedabad-KalolHighway, Post: Adalaj, Dist. Gandhinangar, Gujarat, India - 382421
Phone: +91 79 3500 2100, +91 9328661166/1177
Email: info@dadabhagwan.org

**Mumbai:** **Trimandir,** Rishivan, Kajupada, Borivali (E)
**Phone:** 9323528901

**Pune:** **Trimandir,** Pune-Bengaluru Highway, near Khed-Shivapur, Varve BK, Dist-Pune, Maharashtra
**Phone:** 7203098409

| | | | |
|---|---|---|---|
| **Delhi** | : 9810098564 | **Bengaluru** | : 9590979099 |
| **Kolkata** | : 9830093230 | **Hyderabad** | : 9885058771 |
| **Chennai** | : 7200740000 | **Pune** | : 7218473468 |
| **Jaipur** | : 8890357990 | **Jalandhar** | : 9814063043 |
| **Bhopal** | : 6354602399 | **Chandigadh** | : 9780732237 |
| **Indore** | : 6354602400 | **Kanpur** | : 9452525981 |
| **Raipur** | : 9329644433 | **Sangli** | : 9423870798 |
| **Patna** | : 7352723132 | **Bhuvneshwar** | : 8763073111 |
| **Amravati** | : 9422915064 | **Varanasi** | : 9795228541 |

| | |
|---|---|
| **U.S.A** | : **DBVI Tel.** : +1 877-505-DADA (3232), **Email** : info@us.dadabhagwan.org |
| **U.K.** | : +44 330-111-DADA (3232) |
| **Kenya** | : +254 795-92-DADA (3232) |
| **UAE** | : +971 557316937 |
| **Dubai** | : +971 501364530 |
| **Australia** | : +61 402179706 |
| **New Zealand** | : +64 21 0376434 |
| **Singapore** | : +65 91457800 |

www.dadabhagwan.org



## ఘర్షణలను నివారించండి

మనం దారిలో జాగ్రత్తగా నడుస్తాం కదా. ఎదుటి వ్యక్తి ఎంత చెడ్డవాడైనాసరే మనలను ఢీకొని మనకి నష్టం కలిగిస్తే అది వేరు కాని, నష్టం కలిగించటమే మన ఉద్దేశ్యం అవగూడదు. అతనికి నష్టం కలిగించటానికి చూస్తే మనకే నష్టం ఏర్పడుతుంది. అందువలన ఢీకొనటం ఎలాంటిదైనా, నష్టం ఇద్దరికీ కలుగుతుంది. మీరు ఎదుటివారికి దుఃఖం కలిగించినట్లయితే, అతనితోపాటుగా, అదే క్షణంలో, మీకు కూడా దుఃఖం కలిగించకుండా ఉండదు. ఇది ఢీ.

అందుకే నేను ఈ ఉదాహరణను ఇచ్చాను. దారిలో ట్రాఫిక్ ధర్మమేమిటి? ఢీకొంటే చనిపోతావు. ఢీకొనటంలో ప్రమాదం ఉంది. అందుకే ఎవరితోనూ ఢీకొనవద్దు. అదే విధంగా వ్యవహారికమైన విషయాలలో కూడా ఢీకొనవద్దు. ఢీకొనటాన్ని నివారించండి.

-దాదాశ్రీ

मूल दीपक से प्रकटे दीपमाला

dadabhagwan.org

ISBN 978-93-86289-92-6

9 789386 289926

Printed in India

Price ₹50